# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 245, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -03 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు.. అప్రమత్తమైన యూపీ పోలీసులు



న్యూఢిల్లీ : జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా కు ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈ కుంభమేళాకు బాంబు బెదిరింపులు రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఓ ఎక్స్ యూజర్ ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. మతపరమైన ఈ కార్యక్రమానికి హాజరయ్యే కనీసం 1,000 మందిని లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డాడు.

## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర.. బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది: మమతా బెనర్జీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ రాష్ట్రంలోకి చొరబాట్లకు కేంద్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషిస్తున్నదని విమర్శించారు. అందుకే బంగ్లాదేశీయుల చొరబాట్లను బీఎస్ఎఫ్ అను మతి స్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానిది 'నీచమైన బ్లూ ప్రింట్' అని మండిపడ్డారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లు బెంగాల్‌లో శాంతికి విఘాతం కలిగిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ఆరోపించారు.

## ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ



- నేరుగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీకి..
- అక్కడి నుంచే పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ టూర్ కు సంబంధించి ప్రధాని కార్యాలయం ఏపీ అధికారులకు సమాచారం అందించింది. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖపట్నంలో ల్యాండ్ అవుతారని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ చేరుకుంటారని తెలుస్తోంది.

## ఏపీకి మోడీ వరాలు మోసుకొస్తున్నారా ?



న్యూఢిల్లీ : ఎట్టకేలకు కొత్త ఏడాది మొదట్లోనే ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారు అయింది. ఈ నెల 8న నరేంద్ర మోడీ విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్ లో మిగతా..2లో

## ఏపీకి గేమ్ చేంజర్ గా బాబు లోకేష్ దావోస్ టూర్

### ఈసారి ఇద్దరూ అక్కడ పెట్టుబడుల విషయంలో సీరియస్ గా ఫోకస్

- దావోస్ వంటి చోట పెట్టుబడుల సదస్సుకు తండ్రీ కొడుకులు సీఎం మినిస్టర్ హెూదాలో
- ఆ రికార్డుని సీఎం చంద్రబాబు మినిస్టర్ లోకేష్ కలసి క్రియేట్ చేయబోతున్నారు
- ఈ నెల 19న ఏపీ నుంచి బయలుదేరి చంద్రబాబు లోకేష్ దావోస్ చేరుకుంటారు



అమరావతి : మరి కొద్ది రోజులలో ఏపీలో ఒక విశేషం జరగబోతోంది. ఒక విధంగా చెప్పాలీ అంటే దేశ రాజకీయాల్లో కూడా ఇది జరిగి ఉండదు. ఒకే ప్రభుత్వం తండ్రీ కొడుకులు పదవులలో ఉండడం అన్నది చాలా చోట్ల జరిగింది కానీ దావోస్ వంటి చోట పెట్టుబడుల సదస్సుకు తండ్రీ కొడుకులు సీఎం మినిస్టర్ హెూదాలో కలసి వెళ్ళడం ఎక్కడా జరగలేదు. మిగతా..2లో

ఇక్కడ మరో విశేషం ఏంటి అంటే చంద్రబాబు తొలి విదేశీ టూర్ ఇదే కావడం. ఆయన నాలుగవ సారి సీఎం అయ్యాక ఈ టూర్ చేస్తున్నారు అంతే కాదు చంద్రబాబు లోకేష్ ఇద్దరూ ఒకేసారి విదేశీ టూర్ చేయడంతో కనీసంగా వారం రోజుల పాటు కూటమి ప్రభుత్వానికి ఈ ఇద్దరూ లేని లోటు అయితే కచ్చితంగా ఉంటుంది

## శబరిమలలో గ్రీన్‌ఫీల్డ్ యిర్‌పోర్టు.. 3.4 లక్షల చెట్లు కూల్చేస్తేనే !



తిరువనంతపురం: శబరిమల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు వేశారు. అయితే ఆ విమానాశ్రయం కోసం సుమారు 3.4 లక్షల చెట్లను తొలగించాల్సి ఉంటుందని కొట్టాయం జిల్లాశాఖ ఓ నివేదికను తయారు చేసింది. దీని కోసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నివేదికను రూపొందించారు. ఒకవేళ ఎయిర్‌పోర్టు నిర్మిస్తే సుమారు 353 కుటుంబాలను తరలించాల్సి వస్తుందని రిపోర్టులో పేర్కొన్నారు.

## గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం








(జనం రిపోర్టర్ క్రైమ్ బ్యూరో): బాపట్లలో అక్రమంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. దీంతో మద్యం ఏరులై పారుతుంది.

వాటి వైపు సంబంధించిన అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు....! దీంతో గుడి, బడి, మసీదు, చర్చి అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేస్తున్నారు. బాపట్ల మండలంలోనే ఒక్కొక్క గ్రామంలో ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు ఉన్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. దీనివలన గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది. కట్టడి చేయాల్సిన సంబంధిత శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారు. ఈ బెల్ట్ షాపు నిర్వాహకులు వద్ద నుంచి అమ్యామ్యాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపుకు ఇంత చొప్పున నెలవారీ మామూలు అందుకుంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మొత్తం లక్షల్లో ఉంటుందని అంచనా....! మరికొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ అనుచరులే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిడిల వలన సతమతమవుతున్నారు. మనకెందుకులే ఈ గోల అని డబ్బులు తీసుకుని పక్కకు తప్పుకుంటున్నారు....? ఇదిలా ఉండగా అప్పుడప్పుడు బెల్ట్ షాపులపై దాడులు చేసి వారి వద్ద డబ్బులు తీసుకుని పెట్టకుండా కేసులు పెట్టకుండా వదిలేస్తున్నారని బహిరంగంగానే ప్రజలు చెప్పుకుంటున్నారు......!!! టార్గెట్లు చేరుకోవాలనే ఆదుర్దాతో అధికారులే వీటిని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని మరో వాదన కూడా ఉంది. ఏదేమైనను గ్రామాలలో మందుబాబుల ఆగడాలతో మహిళలు విద్యార్థులు వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గ్రామాల్లో మద్యాన్ని అరికట్టాల్సిన వ్యవస్థలు చేతులు ముడుచుకొని కూర్చుంటున్నాయని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. మద్యం మత్తులో గ్రామాల్లో తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఇరువర్గాల ప్రజలు పోలీస్ స్టేషన్లో కేసులు సైతం పెట్టుకుంటున్నారు. బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాల వల్ల శాంతి భద్రతల సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే శాంతి కమిటీలు ఏర్పాటు చేసి పోరాటం ప్రారంభిస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి బెల్ట్ షాపులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుకుంటున్నారు.

## మను బాకర్, గుకేశ్‌లకు ఖేల్ రత్న



- 2024 ఏడాదికి గాను నలుగురు క్రీడాకారులకు ఖేల్ రత్న
- మను బాకర్, గుకేశ్‌తో పాటు ప్రవీణ్ కుమార్, హర్మన్ ప్రీత్ సింగ్‌లకు అవార్డు
- ఈ నెల 17న రాష్ట్రపతి భవన్‌లో ప్రదానోత్సవం

## ఉద్యోగుల నోట్లో పంచదార పోస్తున్న చంద్రబాబు



అమరావతి : ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు 2024 ఎన్నికల్లో ఔట్ రేట్ గా టీడీపీ కూటమిని సమర్ధించారు. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. వారి కోరికలు తీర్చడం మాట పక్కన పెడితే ప్రతీ నెలా మొదటి తారీఖున జీతాలు రావడం అన్నది కూడా పెద్ద కోరికగా వైసీపీ ప్రభుత్వంలో అయిపోయింది అని తెగ బాధపడ్డారు. / దాంతో తమ జీతాలు సమయానికి వస్తే చాలు అన్నంతగా వారు ఆలోచించే పరిస్థితి వచ్చింది. దాంతో వారు వైసీపీ మీద గుస్సా అయి టీడీపీ కూటమిని మద్దతు ప్రకటించారు టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతోంది. అయితే ఈ ఏడు నెలలలో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉద్యోగులను బాగానే చూసుకుంటున్నారు. వారి కోరికల చిట్టా సంగతి పక్కన పెడితే ప్రతీ నెలా ఒకటవ తారీఖున జీతాలు వారికి అందేలా చూసుకుంటున్నారు. ఇది ఉద్యోగులతో పాటు ప్రభుత్వ పెన్షనర్లకు కూడా చాలా ఆనందాన్ని కలిగించింది. అయితే ఉద్యోగుల కోరికలు ఇపుడు మెల్లగా బయటకు వస్తున్నాయి. తమకు కొత్త పీఆర్సీ వేయాలని దాని కంటే ముందు ఇంటీరియం రిలీఫ్ గా కొంత మొత్తం ప్రకటించాలని వారు కోరుతున్నారు.

## ఫార్ములా-ఈ రేసు..

## ఎసిబి పెట్టిన అవినీతి లేని మొదటి కేసు

### ఎసిబి కేసు..ఇడి నోటీసును న్యాయపరంగా ఎదుర్కొంటా...

- నాపై కేసు పెడితే రేవంత్ మీద కూడా పెట్టాలి..
- అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిది ?
- అధికారం ఇవ్వకపోతే రెస్టు తీసుకుంటానని కెసిఆర్ అప్పుడే చెప్పారు
- ప్రస్తుతం ఆయన రెస్టులో ఉన్నారు
- ఏప్రిల్ 25న హైదరాబాద్‌లో భారీబహిరంగ సభ
- ఈ ఏడాది అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికలు రావచ్చు
- మీడియాతో చిట్‌చాట్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



హైదరాబాద్ : ఎసిబి కేసు, ఈడీ నోటీసును న్యాయపరంగా ఎదుర్కొం టామని మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారా వు తెలిపారు. ఫార్ములా ఈ కేసు ఓ లొట్టపీసు కేసు అని అన్నారు. అసలు అవినీతే లేనప్పు డు కేసు ఎక్కడిదన్నారు. ఒప్పందం చేసుకున్నందుకు తనపై కేసు పెడితే రద్దు చేసిన మిగతా..2లో

## బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు.. ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



- అసభ్యకరమైన పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా.. అంటూ సీరియస్
- ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని తేల్చిచెప్పిన జడ్జి
- సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంపై అనంతపురంలో బోరుగడ్డపై కేసు

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం - 03 - జనవరి - 2025

## మహా కుంభమేళాలో భక్తులే లక్ష్యంగా బెదిరింపులు..

# అప్రమత్తమైన యూపీ పోలీసులు

మొదటి పేజి తరువాయి

వెంటనే అప్రమత్తమైన యూపీ పోలీసులు సదరు ఎక్స్ యూజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కాగా, మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

# శబరిమలలో గ్రీన్‌ఫీల్డ్ యిర్‌పోర్టు..
# 3.4 లక్షల చెట్లు కూల్చేస్తేనే !

మొదటి పేజి తరువాయి

ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 3.3 లక్షల రబ్బరు, 2492 టేకు, 2247 వైల్డ్ జాక్, 1131 జాక్‌ఫ్రూట్, 828 మహోగని, 184 మామిడి చెట్లను తొలగించాల్సి ఉంటుంది. చెట్లతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న ఏడు మతపరమైన ప్రదేశాలను మార్చాల్సి వస్తోందని రిపోర్టులో తెలిపారు. శబరిమల గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా 347 కుటుంబాలు నేరుగా నష్టపోనున్నారు. దీంట్లో 238 కుటుంబాలు చెరువెల్లి ఎస్టేట్‌లో పనిచేస్తున్నారు. ఇక్కడే చెరువెల్లి జాతి ఆవు కూడా కనిపిస్తుంది. ఒకవేళ ఎస్టేట్‌ను మార్చేస్తే, అప్పుడు ఆవుల పరిస్థితి దయనీయంగా ఉంటుందని రిపోర్టులో వెల్లడించారు. శబరిమల విమానాశ్రయం కోసం 1039.876 హెక్టార్ల భూమి అవసరం ఉంటుంది. ఆ భూమిని మణిమాల, ఎరుమేలి సౌత్ గ్రామాల నుంచి సేకరించనున్నారు. శబరిమల యాత్రికులు, ఎన్ఆర్ఐలు, పర్యాటకులు, ఇతర ప్రయాణికుల ఉద్దేశంతో కేఎస్ఐడీసీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిపారు. శబరిమల ఎయిర్‌పోర్టుతో ట్రావెన్‌కోర్ యాత్రా స్థలాలకు వెళ్లే మార్గాలకు దారి సులువు అవుతుంది. వావరు మసీదు, మారమన్ కన్వెన్షన్, ఎటుమన్నూర్ మహాదేవ ఆలయం లాంటి ప్రదేశాలకు యాక్సిస్ పెరుగుతుంది. స్థానికంగా ఆర్థిక వ్యవస్థ బలపడనున్నది. టూరిస్టుల సంఖ్య పెరగనున్నది. కుమరొక్కం బ్యాక్‌వాటర్స్, మున్నార్ హిల్ స్టేషన్స్, గావి ఫారెస్ట్, టెక్కడీ వైల్డ్‌లైఫ్ సాంక్చరీ, పెరియార్ టైగర్ రిజర్వ్, ఇడుక్కి డ్యామ్‌కు లింకు రోడ్డు ఈజీ అవుతుంది.

# మను బాకర్, గుకేశ్‌లకు ఖేల్ రత్న

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న పురస్కారాలను ప్రకటించింది. 2024 ఏడాదికి గాను గొప్ప ప్రదర్శనలు కనబరిచిన నలుగురు క్రీడాకారులను ఖేల్ రత్న కోసం ఎంపిక చేసింది. ఊహాగానాలకు తెరదించుతూ స్టార్ షూటర్ మను బాకర్‌కు కేంద్రం ఈ అవార్డును ప్రకటించింది. అవార్డుకు దరఖాస్తు విషయమై మను బాకర్‌కు, అవార్డుల కమిటీకి మధ్య వివాదం చెలరేగిన విషయం తెలిసిందే. మనుతో పాటు ఇటీవల వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ విజేత గుకేశ్ కుమార్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, భారత హాకీ జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్‌లకు కేంద్రం ఈ అవార్డును ప్రకటించింది. ఈ నెల 17న ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో అవార్డులను ప్రదానం చేయనున్నట్లు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ ప్రకటించింది.

# బోరుగడ్డకు షాకిచ్చిన హైకోర్టు..
# ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత

అమరావతి : వైసీపీ నేత, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంపై అనంతపురం నాలుగో పట్టణ పోలీసులు బోరుగడ్డ అనిల్ కుమార్ పై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా రక్షణ కల్పించాలంటూ బోరుగడ్డ అనిల్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరగగా.. బోరుగడ్డకు నేరచరిత్ర ఉందని, రౌడీ షీట్ కూడా ఉందని పోలీసులు కోర్టుకు తెలిపారు. రెండు కేసుల్లో ఇప్పటికే అతడిపై చార్జిషీట్ దాఖలైందని చెప్పారు. దీంతో హైకోర్టు జడ్జి తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారా అంటూ నిందితుడి తరఫు లాయర్ ను ప్రశ్నించారు. ఇలాంటి వారిని క్షమించడానికి వీల్లేదని, ముందస్తు బెయిల్ ఇవ్వలేమని జడ్జి వ్యాఖ్యానించారు. బోరుగడ్డ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. గత ప్రభుత్వ హయాంలో బోరుగడ్డ ఐదేళ్లపాటు అరాచకంగా ప్రవర్తించాడని పోలీసులు ఆరోపించారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన రాందాస్ అథవాలె అనుచరుడినని చెప్పుకుంటూ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడిగా చలామణి అయ్యాడన్నారు. మాజీ సీఎం జగన్ తో పాటు వైసీపీ నేతలతో అంటకాగుతూ నాడు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ చీఫ్ చంద్రబాబు, ఇతర నేతలపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టాడని వివరించారు.

# కోటిమంది కార్యకర్తల బీమాకు
# అవగాహన ఒప్పందం: మంత్రి నారా లోకేశ్

అమరావతి : ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేశ్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం 2025 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138 కోట్లు ఖర్చుచేశారు. గత ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేశ్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# ఉద్యోగుల నోట్లో పంచదార
# పోస్తున్న చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



అదే విధంగా గత వైసీపీ ప్రభుత్వం నుంచి ఇప్పటి దాకా ఆరేడు డీయేలు బకాయి ఉండిపోయాయని వాటిలో కొన్ని అయినా మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. ఇపుడు ఆ కోరికను చంద్రబాబు తీరుస్తున్నారు అని అంటున్నారు. ఈ సంక్రాంతి కానుకగా ఒకేసారి రెండు డీయే బకాయిలను బాబు ప్రకటించనున్నారు అని అంటున్నారు. దీంతో కొత్త ఏడాదిలో పెద్ద పండుగ ముందు ఉద్యోగులకు ఇది బంపర్ ఆఫర్ గానే చూస్తున్నారు అదే సమయంలో అలానే వేతన సవరణ సంఘం పీఆర్సీ , మధ్యంతర భృతి ఐఆర్ లపై కూడా చంద్రబాబు ఉద్యోగ వర్గాలతో సానుకూలంగా చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు వీటి మీద కీలక నిర్ణయాలు తీసుకుంటారని అంటున్నారు. దాంతో ఉద్యోగ వర్గాలలో ఆనందం వెల్లి విరుస్తోంది. మొత్తం మీద చూస్తే పెద్ద వర్గంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వారి నమ్మకాన్ని మరింతగా పెంచుకుంటోంది అని అంటున్నారు.

# నేను మారాను..మీరూ మారండి



హైదరాబాద్:నేను మారాను... మీరు కూడా మారాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నా రు. మీ పనితీరుకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టు ఉందని, పనితీరును అందరూ మెరుగు పరుచుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో పేర్కొన్నా రు. ఎవరెవరూ ప్రజల్లో ఉన్నారన్న విషయాల గురించి తనకు ఎప్పటికప్పుడు నివేదిక అందు తుందని, తాను కూడా ప్రజల తో మమేకం అవుతానని ఆయ న అన్నారు. కొత్త ఏడాది కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలని సిఎం వారికి పిలుపు నిచ్చారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు అందేలా చూడాలని, పేదలకు ఈ పథకాలు అందేలా అం దరూ కృషి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి మంత్రు లు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. నూతన సంవత్సర వేడుకలకు భిన్నంగా కార్యాచరణ దిశగా బాధ్యతాయుతంగా ముందుకెళ్లాలని సిఎం వారికి సూచించారు. బుధవారం రేవంత్‌రెడ్డిని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు క లిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపా రు. ప్రజాపాలన ఏర్పాటై సంవత్సరం పూర్తయిన సందర్భం గా సిఎం తనను కలిసిన మంత్రులు, ఎంపి లు, ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భం గా సిఎం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల మొదటిసా రి గెలవడం గొప్ప కాదని, రెండోసారి గెలుపు అనే ది చాలా ముఖ్యమని, దానిని నిలబెట్టుకునేలా మ న పనితీరు ప్రజలకు కనబడాలని సిఎం వారితో పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కేడర్‌ను కలుపుకొని ముందుకెళ్లాలని, ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి వారికి వివరించాలని సిఎం దిశా నిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే మొదటి సంవత్సరం ప్రజా పాలనలో చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి సిఎం వారితో సమీక్ష చేశారు. తనను కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ముఖ్యంగా నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపిలను ఉద్దేశించి సిఎం మాట్లాడారు.

### ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సిఎం

స్వయంగా సిఎం రేవంత్ కొందరు మంత్రులకు, ఎంపిలు, ఎమ్మెల్యేలకు ఫోన్లు చేసి నూతన సంవత్సరం సందర్భంగా వారితో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా వారి వారి స్థాయిలో కింది నాయకులకు, కార్యకర్తలకు ఫోన్లు చేసి మాట్లాడాలని సిఎం వారి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా కలిసికట్టుగా ఎటువంటి గ్రూపు తగాదాలు లేకుండా పనిచేయాలని సిఎం వారికి సూచించారు. చిన్నచిన్న గ్రూపు తగాదాలు ఉన్నా సర్దుకు పోయి ముందుకెళ్లాలని సిఎం రేవంత్ వారితో పేర్కొన్నారు. సమాజం పట్ల మరింత బాధ్యత పెంచుకోవాల్సిన అవసరం ఉందని సిఎం వారికి సూచించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ, సంతోషాలను నింపాలని సిఎం ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్‌లోని సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన్ను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపి భువనగిరి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మహిళా నేతలు తదితరులు బుధవారం కలిశారు.

# ఫార్ములా-ఈ రేసు..ఎసిబి పెట్టిన అవినీతి లేని మొదటి కేసు

మొదటి పేజి తరువాయి

రేవంత్ పైనా పెట్టాలని అన్నారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్ లో మీడియాతో చి ట్ చాట్ చేశారు. ఫార్ములా ఈ కేసులో పసే లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు అన్నా రు. డ్రగ్స్, లగచర్ల..ఇప్పుడు కార్ రేస్ కేసు అం టున్నారని, ఎన్ని కేసులు పెట్టినా భయపడబోనని కెటిఆర్ చెప్పారు. హైదరాబాద్ ఇమే జ్ కోసం ఈ రేస్ లో డబ్బులు పంపుమన్న మంత్రిగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నానని వివరించారు. అధికారులు ఫైల్స్ చూస్తారు..నాకేం సంబంధం. ఇప్పుడు సిఎం ఫార్ములా ఈ రేస్ ను రద్దు చేశారని, కేబినెట్ లో నిర్ణయం తీసుకునే చేశారా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కారణంగా 600 కోట్లు నష్టం జరిగింది. నా మీద కేసు పెడితే ఆయన మీద కూడా పెట్టాలె కదా..? ఫార్ములా ఈ కేసులో అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిది..? తమకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని కెటిఆర్ అన్నారు. ఫార్ములా-ఈ రేసు..ఎసిబి పెట్టిన అవినీతి లేని మొదటి కేసు అని అన్నారు. ఫార్ములా-ఈ రేసుకు పురపాలక శాఖ మంత్రిగా నేను అనుమతిస్తే రేవంత్‌రెడ్డి రద్దు చేశారు. నేను తప్పు చేస్తే రేవంత్‌రెడ్డిది ఎలా ఒప్పు అవుతుంది? ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై త్వరలో సుప్రీంకోర్టుకు వెళ్తాం. ఫార్ములా- ఈ కేసులో కోర్టు అడిగే ప్రశ్నలకు ఎజి దగ్గర సమాధానం లేదు. ఈ ఏడాది ఉపఎన్నికలు రావొచ్చు. ట్రిపుల్ ఆర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.12వేల కోట్లు నష్టం చేస్తోంది. ఖాజాగూడలో ఉన్న భూములపై కన్నేసి పేదలను రోడ్డుపాలు చేశారు. రూ.1.38 లక్షల కోట్లు అప్పు చేసి ఢిల్లీకి రూ.వేల కోట్లు పంపుతున్నారని ఆరోపించారు. సంక్రాంతికి దిల్ రాజువి రెండు సినిమాలు ఉన్నాయని, ఆయన బాధ ఆయనదన్నారు.

అధికారం ఇవ్వకపోతే రెస్టు తీసుకుంటానన్నారు :

ఎప్పుడు బయటికి రావాలో కెసిఆర్‌కు తెలుసు..ఆయన మా ట్రంప్ కార్డు.. మీరు అధికారం ఇవ్వకపోతే రెస్టు తీసుకుంటానని ఎలక్షన్ల టైంలోనే చెప్పారని, అధికారం ఇవ్వలేదు..అందుకే రెస్టు తీసుకుంటున్నారని, ఇక్కడ సమస్య కెసిఆర్ గురించి కాదు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ... మీరిచ్చిన హామీలను ముందు అమలు చేయాలని కోరారు. పార్టీ మారిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సుప్రీం కోర్టుకు వెళ్లబోతున్నామని, త్వరలోనే ఆ సెగ్మెంట్లో ఉప ఎన్నికలు జరుగుతాయని కెటిఆర్ చెప్పారు. బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం రోజైన ఏప్రిల్ 27న భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని చెప్పారు.

అక్టోబర్ లో బిఆర్ఎస్ అధ్యక్ష ఎన్నిక :

ఏడాది మొదటి హాఫ్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు వేస్తామని తెలిపారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు వచ్చే అక్టోబర్ వరకు సమయముందని అన్నారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపిస్తామని చెప్పారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, ప్రభుత్వమే కోర్టుల్లో కేసులు వేయించబోతోందన్నారు. బిసిలను మోసం చేసే ఈ ప్రభుత్వాన్ని వెంటాడుతామని కెటిఆర్ అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డులో 12 వేల కోట్లను కొట్టేసేందుకు ప్లాన్ జరుగుతోందని, ఇందులో మంత్రి కోమటిరెడ్డి ఉన్నారన్నారు. ఈ యేడాది కాలంలో రేవంత్ రెడ్డి చేసిన లక్షా 37 వేల కోట్లు అప్పుల్లో ఢిల్లీకి చాలా డబ్బులు పోయాయని ఆరోపించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సత్తా చాటుతుందని కెటిఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన రేవంత్ రెడ్డి సర్కారుకు లేదన్నారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా ఒక కుట్రకు తెర లేపిందని, ఈ కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం మొన్న శాసనసభలో చేసిన స్థానిక సంస్థల చట్ట సవరణలలో బిసిలకు మరింత రిజర్వేషన్లను అందచేసేందుకు సుప్రీంకోర్టు కేసు ప్రస్తావనతో పాటు, ట్రిపుల్ టెస్ట్, ప్రత్యేక బిసి కమిషన్ సిఫార్సుల నివేదిక వంటి కారణాలను ప్రస్తావించిందని కెటిఆర్ వివరించారు. వీటిని అడ్డుపెట్టుకుని ఎవరితోనో ఒకరితో కోర్టులో కేసు వేయించి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని కెటిఆర్ ఆరోపించారు.

రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు :

రాష్ట్ర సర్కారు ప్రస్తుతం ఆలోచిస్తున్న రైతు భరోసా కార్యక్రమానికి విధించనున్న కోతలతో రాష్ట్ర రైతాంగంలో తిరుగుబాటు వస్తుందని కెటిఆర్ అన్నారు. రైతులను మోసగించే ఏకైక ఉద్దేశంతోనే రైతు భరోసాను కుదించే ప్రయత్నం చేస్తుందన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా పంట పొలాల సాగు అంశంలో సెల్ఫ్ డిక్లరేషన్ అంశాన్ని రైతులపై రుద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. 14.50 లక్షల కోట్ల రూపాయల అప్పులను బ్యాంకులు మాఫీ చేసినప్పుడు లేని సెల్ఫ్ డిక్లరేషన్ రైతుల విషయంకి వచ్చేసరికి ఎందుకన్న కెటిఆర్, ఈ రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ డిక్లకేరేషన్ రుద్దుతుందఅన్నారు. కేవలం ప్రస్తుతం ఉన్న ఏడున్నర వేల కోట్ల రూపాయల బడ్జెట్ దాటకుండా రైతు భరోసాను నామమాత్రంగా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని కెటిఆర్ విమర్శించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వ సంవత్సర కాలంలో పాలించిన తీరుకు ప్రజల నుంచి తమ పార్టీ నుంచి ఇచ్చేది మైనస్ మార్కులు అని కెటిఆర్ అన్నారు. వీళ్లు నడుపుతున్నది ప్రభుత్వం కాదని, పరిహాసమని అన్నారు. పరిపాలన పేరుతో ప్రజలను క్రూరంగా హింసిస్తున్న తీరు తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఒక్కరు కూడా ఈ ప్రభుత్వం బాగుందని చెప్తున్నారా. ఎవరిని అడిగినా, ఒక్కరైనా ఈ ముఖ్యమంత్రి గురించి మంచిగా మాట్లాడుతున్నారా. సమాజంలో ఏ ఒక్కరిని అడిగిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండ బూతులు తిడుతున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని కోమటిరెడ్డి దాకా ప్రతి ఒక్కరు డబ్బులు సంపాదించే పని పెట్టుకున్నారని ఆరోపించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పై నిర్ణయం తీసుకోలేదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరపున అభ్యర్థులను పెట్టే గతంలో ఉద్యమ సమయంలో మేమే కొత్త సంప్రదాయం తెచ్చామన్నారు. ప్రతిపక్ష పార్టీ పాత్ర తాము చాలా స్పష్టంగా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ అన్యాయాలను, అక్రమాలను ఎదిరిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రూపొందించిన క్యాలెండర్‌ను కెటిఆర్ ఆవిష్కరించారు.

# ఏపీకి మోడీ వరాలు మోసుకొస్తున్నారా ?

మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. / దేశానికి మూడవసారి వరసగా ప్రధాని అయిన తరువాత మోడీ తొలిసారిగా విశాఖకు వస్తున్నారు. అందులోనూ ఆయన విశాఖ టూర్ పెట్టుకున్నారు అంటే విశాఖకు సంబంధించిన కీలక అంశాల మీద ఆయన నుంచి క్లారిటీ వస్తుందా అని చర్చిస్తున్నారు. దాదాపుగా పదిహేను వందల రోజుల నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ లో కార్మికులు ఉద్యోగులు నిరసనలు నిర్వహిస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేయవద్దు అని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. విశాఖ వస్తున్న మోడీ ఈ విషయం మీద కచ్చితమైన హామీ ఇవ్వాల్సి ఉందని అంటున్నారు. అంతే కాదు విశాఖ అభివృద్ధి గురించి కూడా మోడీ ప్రకటనలు చేయాలని కోరుతున్నారు. గత పదేళ్ళుగా పెండింగులో ఉన్న ఉత్తరాంధ్ర కు సంబంధించిన విభజన హామీల మీద కూడా మోడీ స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరుతున్నారు. అయితే మోడీ విశాఖ షెడ్యూల్ ఈ విధంగా ఉంది. ఆయన ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు విశాఖలో అడుగుపెడతారు. దాదాపుగా నాలుగు గంటల పాటు ఆయన విశాఖలో గడుపుతారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ఆయన మాట్లాడిన తరువాత ఏయూ వేదికగా జరిగే బహిరంగ సభ నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మోడీ ఏపీకి సంబంధించిన అనేక కార్యక్రమలా గురినిచ్ మాట్లాడుతారని అంటున్నారు. అలాగే విశాఖకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్ విధానం ద్వారా మోడీ ప్రారంభిస్తారు అని అంటున్నారు. మోడీ పర్యటనలో విశాఖ వేదిక నుంచి ఏపీకి సంబంధించిన కీలక ప్రకటనలు చేస్తారు అని అంటున్నారు. ఏపీ ప్రభుత్వం అమరావతి పోలవరం ఈ రెండూ ప్రాధాన్యతలుగా పెట్టుకుంది. దాంతో వీటి మీద మోడీ మరిన్ని వరాలు ఇస్తూనే అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా స్పష్టత ఇవ్వనున్నారు అని అంటున్నారు. ఏపీలో పలు జాతీయ రహదారులను ఇప్పటికే కేంద్రం మంజూరు చేసింది వీటితో పాటుగా మరిన్ని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు అని అంటున్నారు. చంద్రబాబు ఇటీవల ఢిల్లీకి వెళ్ళి ప్రధాని నరేంద్ర మోడీని కలసి అరగంటకు పైగా చర్చించారు. దాంతో పాటు ఏపీకి దండీగా నిధులను ఆయన కోరారు. వీటి మీద మోడీ విశాఖ సభ నుంచి ఏ ఏ వరాలు ఇస్తారు అన్న ఉత్కంఠ అయితే ఉంది. అన్నింటికీ మించి విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మోడీ ఏమి చెబుతారు అన్నది సర్వత్రా ఆసక్తిగా ఉంది విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో మోడీ మాట్లాడకపోతే మాత్రం ఇక ఉక్కు విషయంలో ప్రైవేట్ తధ్యమని నిర్ణయానికి రావచ్చు అని అంటున్నారు. ఎందుకంటే ఇప్పటికి నాలుగేళ్ళుగా ప్రైవేట్ బాటన ఉక్కు నెమ్మదిగా కదులుతోంది. ప్రధాని ఈ విషయంలో మాట్లాడకపోవడం కూడా మరో అర్ధంగా భావించుకోవచ్చు అని అంటున్నారు. చూడాలి మరి మోడీ ఉక్కు కర్మాగారం మీద ఏ రకంగా రెస్పాండ్ అవుతారో.

## బెంగాల్‌లో చొరబాట్లకు కేంద్రం పాత్ర..
## బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది: మమతా బెనర్జీ

మొదటి పేజి తరువాయి

అలాగే ఓటు బ్యాంకు కోసం బంగ్లాదేశీయులకు సంబంధిత పత్రాలను టీఎంసీ అందజేస్తున్నదని, వారి చొరబాట్లకు సహకరిస్తున్నదని బీజేపీ విమర్శించింది. కాగా, గురువారం అధికారులతో సమావేశం సందర్భంగా సీఎం మమతా బెనర్జీ ఈ ఆరోపణలపై స్పందించారు. రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను కేంద్ర బలగాలు అనుమతిస్తున్నాయని ఆరోపించారు. కేంద్రం 'నీచమైన బ్లూప్రింట్' అమలు చేస్తున్నదని విమర్శించారు. 'వివిధ ప్రాంతాల నుంచి బెంగాల్‌లోకి చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. మహిళలను చిత్రహింసలకు గురిచేస్తోంది. సరిహద్దులను టీఎంసీ కాపాడటం లేదు. సరిహద్దు మా చేతుల్లో లేదు. కాబట్టి చొరబాట్లను టీఎంసీ అనుమతించిందని ఎవరైనా ఆరోపిస్తే, అది బీఎస్ఎఫ్ బాధ్యత అని నేను ఎత్తి చూపుతా' అని అన్నారు. మరోవైపు సరిహద్దులో చొరబాట్ల గురించి రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్రం వద్ద కూడా సమాచారం ఉందని మమతా బెనర్జీ తెలిపారు. డీజీపీ రాజీవ్ కుమార్‌తోపాటు స్థానిక వర్గాల నుంచి తనకు సమాచారం అందిందని చెప్పారు. దీని గురించి కేంద్రానికి ఘాటుగా లేఖ రాస్తానని అన్నారు. అలాగే చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతించే ప్రాంతాలను గుర్తించి దర్యాప్తు చేయాలని డీజీపీని ఆదేశిస్తానని స్పష్టం చేశారు. కాగా, పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనాలని ఆశిస్తున్నట్లు మమతా బెనర్జీ తెలిపారు. 'మాకు శత్రుత్వం లేదు. కానీ గూండాలను ఇక్కడకు అనుమతిస్తున్నారు. వారు నేరాలకు పాల్పడి సరిహద్దు దాటి తిరిగి వస్తున్నారు. ఈ చొరబాట్లను బీఎస్ఎఫ్ అనుమతిస్తోంది. ఇందులో కేంద్రం పాత్ర కూడా ఉంది' అని అన్నారు. బెంగాల్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆజ్యం పోసే ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరసనలు తప్పవంటూ కేంద్రాన్ని హెచ్చరించారు.

# ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ

మొదటి పేజి తరువాయి

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానికి స్వాగతం పలుకుతారని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానితో పాటు వారు కూడా ఏయూ చేరుకుంటారని వివరించారు. అక్కడి నుంచే ప్రధాని మోదీ ఏపీలోని పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని సమాచారం. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వేజోన్ పరిపాలన భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటారు. ఈమేరకు విశాఖ అధికారులకు పీఎంవో నుంచి సమాచారం అందిందని, అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారని సమాచారం.

# ఏపీకి గేమ్ చేంజర్ గా బాబు లోకేష్ దావోస్ టూర్

మొదటి పేజి తరువాయి



ఆ రికార్డుని సీఎం చంద్రబాబు మినిస్టర్ లోకేష్ కలసి క్రియేట్ చేయబోతున్నారు. ఈ నెల 20 నుంచి 24 వరకూ అయిదు రోజుల పాటు దావోస్ లో జరిగే పెట్టుబడుల సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలు ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలసి హాజరు కాబోతున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏపీలో ఏర్పాటు అయిన తరువాత దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం తొలి సదస్సు ఇది. సాధారణంగా దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు మంత్రులు ఎక్కువగా హాజరవుతారు. కొన్ని సందర్భాల్లో సీఎంలు కూడా వెళ్తారు. గత ఏడాది తెలంగాణా సీఎం గా రేవంత్ రెడ్డి కూడా దావోస్ సదస్సుకు వెళ్లారు. ఇక ఏపీలో జూన్ 12న అధికారాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిన వెంటనే నారా లోకేష్ కొద్ది నెలల తేడాలో అమెరికా టూర్ పెట్టుకున్నారు. ఆయన ఈ ఏడాది అక్టోబర్ చివరిలో వారం నుంచి పది రోజుల పాటు అమెరికాలో పర్యటించారు. ఆయన గూగుల్ సంస్థలతో పాటు అనేక కంపెనీ అధిపతులను కలసి ఏపీలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేసారు. వాటి ఫలితాలు తొందరలో వస్తాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో మరింత పట్టుదలగా చంద్రబాబు లోకేష్ దావోస్ వెళు న్నారు. ఈసారి ఇద్దరూ అక్కడ పెట్టుబడుల విషయంలో సీరియస్ గా ఫోకస్ చేయనున్నారు. ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకుని రావాలని చూస్తున్నారు లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం దానికి తగినట్లుగా కార్యాచరణను సిద్ధం చేస్తోంది. మొత్తం తమ అయిదేళ్ల పాలనలో లక్ష కోట్ల పెట్టుబడులు కనుక ఏపీకి వస్తే దాని నుంచి ఇరవై లక్షల దాకా ఉద్యోగాల కల్పన జరుగుతుందని ఆ విధంగా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు అవుతాయని అదే సమయంలో ఏపీ పారిశ్రామికంగా అభివృద్ధి బాటను పడుతుందని కూడా అంచనా వేసుకుంటున్నారు. అదే విధంగా ఏపీ గ్రోత్ రేట్ కూడా పెరిగి దేశంలో అభివృద్ధి చెందిన టాప్ ఫైవ్ స్టేట్స్ లో ఒకటిగా ఉంటుందని ఉండాలని భావిస్తూ చంద్రబాబు లోకేష్ దావోస్ టూర్ ని పెట్టుకున్నారు. ఈ నెల 19న ఏపీ నుంచి బయలుదేరి చంద్రబాబు లోకేష్ దావోస్ చేరుకుంటారు అని అంటున్నారు. ఇక్కడ మరో విశేషం ఏంటి అంటే చంద్రబాబు తొలి విదేశీ టూర్ ఇదే కావడం. ఆయన నాలుగవ సారి సీఎం అయ్యాక ఈ టూర్ చేస్తున్నారు అంతే కాదు చంద్రబాబు లోకేష్ ఇద్దరూ ఒకేసారి విదేశీ టూర్ చేయడంతో కనీసంగా వారం రోజుల పాటు కూటమి ప్రభుత్వానికి ఈ ఇద్దరూ లేని లోటు అయితే కచ్చితంగా ఉంటుంది అని అంటున్నారు. అయితే దావోస్ సదస్సు మీద కోటి ఆశలు పెట్టుకుని చాలా ప్రెస్టీజియస్ గా ఈ టూర్ ని బాబు అండ్ లోకేష్ చేస్తున్నారు అని అంటున్నారు. ఒక విధంగా చంద్రబాబు లోకేష్ ల దావోస్ టూర్ ఏపీకి ఒక గేమ్ చేంజర్ గా మారుతుంది అంటున్నారు చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రక్త నిధి కేంద్రానికి వితరణ



రేపల్లె జనవరి 2 జనం రిపోర్టర్: రేపల్లె పట్టణానికి చెందిన ఆక్వా రంగంలో ఖ్యాతి గడించిన ప్రముఖ వ్యాపారవేత్త దండుప్రోలు పిచ్చయ్య రేపల్లె పరిసర ప్రాంతాలకే కాకుండా కృష్ణానది ఆవలి ఒడ్డున ఉన్న కృష్ణా జిల్లా ప్రాంత వాసులకు కూడా అందుబాటులో ఉండి వారి ఆరోగ్య అవసరాలను అత్యవసర పరిస్థితులలో తీరుస్తూ ఎందరికో ప్రాణదానాన్ని చేస్తున్న స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కు చెందిన రక్తనిధి కేంద్రానికి 50 వేలకు పైగా విలువ చేసే రిఫ్రిజిరేటర్ మరియు ఏసీ ఎక్విప్మెంట్ లను కీర్తిశేషులు తన తండ్రి గారైన కొత్తపాలెం గ్రామానికి చెందిన దండుప్రోలు పెదసుబ్బారావు గారి జ్ఞాపకార్థం వితరణగా అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దండుప్రోలు పిచ్చయ్య ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ చైర్మన్ అయిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్యకు అందజేశారు. ఈ వితరణ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు ప్రముఖులు 75 పర్యాయాలకు పైగా రక్తదానం చేసిన సమాజ సేవకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగి అయిన గురు ప్రసాద్ తన సహాయ సహకారాలను అందజేశారు. అనంతరం డాక్టర్ వసంతం మాట్లాడుతూ స్థానిక వ్యాపారవేత్త దండుప్రోలుపిచ్చయ్య ను అడిగిన వెంటనే స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలను రెడ్ క్రాస్ సేవలను దృష్టిలో ఉంచుకొని ఎంతో మంచి హృదయంతో ఈ విలువైన సహాయ సహకారాలను అందజేసినందుకు ఆయనకు రెడ్ క్రాస్ బ్రాంచి తరపున కృతజ్ఞతలు తెలియపరిచారు. డాక్టర్ వీర రాఘవయ్య మాట్లాడుతూ మన రేపల్లె తీర ప్రాంతానికి ఒక గొప్ప సదుపాయం అయినటువంటి ఈ రక్తనిధి కేంద్రం యొక్క అవసరాలను స్థానిక దాతలు ముందుకు వచ్చి దండుప్రోలు పిచ్చయ్య అందజేసిన విధంగా తమ సహాయ సహకారములు అందజేయాలని కోరారు. దండుప్రోలు పిచ్చయ్య మాట్లాడుతూ మన ప్రాంత నాయకులు మంత్రివర్యులు అయినా అనగానే సత్యప్రసాద్ ఇచ్చిన స్ఫూర్తితో ను మరియు తీర ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తన తండ్రి పేరు మీద ఈ సహాయం చేసినట్లు ముందు ముందు కూడా పేదల నిరుపేదల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా తన వంతు సహాయ సహకారాలను అందజేయగలనని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు మోపిదేవి వీర్రాజు, దేవగిరి రవి, డి అమర్నాథ్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ కోశాధికారి అడుసు మల్లి ప్రభాకర్ రావు లు పాల్గొన్నారు...

## డివిజన్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం...

### వర్షాకాలం సమస్యలను అధిగమిస్తాం...

### శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...



రామగుండం / **జనవరి 2(జనం రిపోర్టర్):** రామగుండం కార్పొరేషన్ 6వ. డివిజన్ గోదావరిఖని సప్తగిరి కాలనీ లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పలు అభివృద్ధి పనులకు కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి శంకుస్థాపన చేశారు. సప్తగిరి కాలనీలో కోటి 20 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు, అదేవిధంగా ఒక కోటి 30 లక్షలతో ఓపెన్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి వర్షాకాలంలో తీవ్రమైన వానలు వస్తే ఈ ప్రాంతంలోని ప్రజలు ఇబ్బందులు పడేవారని అన్నారు. అయితే ఈ మారు అలాంటి సమస్య లేకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి, ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. డివిజన్ లో కనీస సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి అన్ని రకాల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.



వర్షాకాలంలో వచ్చే సమస్యలను ఈమారు అధిగమిస్తామని ప్రజలకు ధైర్యం చెప్పారు. అక్కడి ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనలు, సలహాలతో ఈ ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెప్పించి ఈ ప్రాంతాన్ని సుందరీకరణగా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

## సంజన డెవలపర్స్ కార్యాలయం పునః ప్రారంభం..





భీమవరం, జనవరి 2 జనం రిపోర్టర్: ఇన్ కం టాక్స్ అధికారుల దాడుల అనంతరం భీమవరంలోని డిఎన్ఆర్ కాలేజీ రోడ్డులో సంజన డెవలపర్స్ కార్యాలయం గురువారం తిరిగి పునః ప్రారంభమైంది. సంజన డెవలపర్స్ అధినేత జానీ పండగ వాతావరణం లో ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మరిన్ని అపార్ట్మెంట్లు నిర్మించి వేలాది మందికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తున్నానని అన్నారు. కస్టమర్లకు నాణ్యతతో కూడిన, అత్యాధునిక మోడల్స్ లో అపార్ట్మెంట్లను నిర్మించబోతున్నామని అన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్విని చేసుకోవాలని అధినేత జానీ కోరారు.

## గేమ్ చేంజర్ ఈవెంట్ ను విజయవంతం చేయాలి



మొగల్తూరు, జనవరి 02 జనం రిపోర్టర్: రాజమండ్రిలో నిర్వహించే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ ఈవెంట్ ను విజయవంతం చేయాలని నరసాపురం నియోజకవర్గ చిరు,పవన్ అభిమాన సంఘాల ఉపాధ్యక్షుడు దూసనపూడి కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం ఆయన మొగల్తూరులో విలేకరులతో మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి హెూదాలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిధిగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో సినీ హీరో రామ్ చరణ్, చిత్ర యూనిట్ సభ్యులు, మం త్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యే ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు.

# ధనుర్మాసం సందర్భంగా 19 వ పాశురం



రేపల్లె జనవరి 2 జనం రిపోర్టర్ : ధనుర్ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఉప్పూడి రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. తెల్లవారుజాము నుండి భక్తులు దేవాలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలియజేశారు ఈ సందర్భంగా భక్తుల కోసం ప్రధాన అర్చకులు శ్లోకం చెబుతూ

కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్ మేల్
మెత్తెన్ఱ పృశ యనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూఙ్గళల్ నప్పిన్నై క్కొమేల్
వైత్తుక్కి డన్దమలర్ మార్ పా! వాయ్ తిఱవాయ్
మైత్తడ ఙ్కణ్ణినాయ్ నీ యున్మణాళనై
ఎత్తనై పోదుమ్ తుయిలెళ వొట్టాయికాణ్
ఎత్తనై యేలుమ్ పిరివాత్తగిల్లాయాల్
తత్తువ మన్ఱుతగవేలో రెమ్బావాయ్

శ్లోకం యొక్క భావాన్ని వివరిస్తూ- గుత్తి దీపపు కాంతులు నలుదెసలా వెలుగులు ప్రసరించుచుండగా ఏనుగు దంతములచే చేయబడిన కోళ్లు గల మంచముమీద అందము, చలువ, మార్దవము, పరిమళము, తెలుపులనే - ఐదు గుణములు కలిగిన హంస తూలికా తల్పముపై పవ్వళించియుండు గుత్తులు గుత్తులుగా వికసించిన పువ్వులచే అలంకరించబడిన శిరోజములు కలిగిన నీళాదేవి యొక్క స్తనములను తన విశాల వక్షస్థలముపై వైచుకొని పవళించియున్న ఓ స్వామీ! నోరు తెరచి ఒక్క మాటైననూ మాటాడకూడదా? లేక కాటుకచే అలంకరింపబడిన విశాలమైన నేత్రములు కల ఓ నీళాదేవీ! జగత్స్వామియైన శ్రీకృష్ణుని స్వల్పకాలమ్కైనను పడక విడిచి బయటకు వచ్చుట కనుమతింపకున్నావు! క్షణమైనను శ్రీకృష్ణుని విశ్లేషమును సహింపజాలవే? ఇది నీ స్వరూపమునకు, నీ స్వభావమునకును తగదు. నీవలె మేము కూడా అతనికి అనన్యార్హ శేషభూతులమేకదా! కాన కరుణించి కొంచెమవకాశమీయము తల్లీ! అట్టి అవకాశము నీవిచ్చితివేని మేము చేసే యీ అద్వితీయమైన ధనుర్మాస వ్రతము భగవత్కైంకర్యరూప మంగళ వ్రతముగా సాంగోపాంగముగ సమాప్తి చెందును. ఇందేమాత్రమూ సంశయము లేదు అని ఆండాళమ్మగారు నీళా శ్రీకృష్ణులను వేడుకొంటున్నారు.

**అవతారిక:-**

స్వామిని కీర్తించటానికి వచ్చామని, తన సుకుమారమైన చేతులకున్న గాజుల మధుర ధ్వనితో తలుపును తెరువుమని నీళాదేవిని ఆండాళ్ తల్లి ప్రార్థించింది. ముందు (ఆ పాశురంలో) ఇప్పుడీ మాలికలో - ఆండాళమ్మగారి ప్రార్థన నాలకించి నీళాదేవి తలుపు తెరవబోగా, మనవారి కెదురుగా ముందు యీమె వుండరాదని శ్రీకృష్ణుడు యీమెను తలుపు తెరవనీయక ఆమెను బిగ్గ కౌగలించి పడకనుంచి లేవనీయకయుండే శ్రీకృష్ణుని మేల్కొలపమని అతడు మాటాడకయుండగా - అతనిని మేల్కొలుపుమమ్మాయని ఆండాళమ్మగారు నీళాదేవిని పదేపదే వేడుకొంటున్నారు.

# సామాన్య ప్రజలకు వరంగా మారిన తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్స్

### జిల్లా వ్యాప్తంగా అందుబాటులో 130 రకాల రక్త పరీక్షలు

### సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా 1,03031 మందికి రక్త పరీక్షలు

### అమరచింత డిఎంఆర్ పిహెచ్సిలో 1836 మందికి రక్త పరీక్షలు




అమరచింత వనపర్తి జిల్లా జనవరి 2 జనం రిపోర్టర్: సాధారణంగా ఆసుపత్రికి వెళితే రోగికి డాక్టర్లు వేసే బిల్లులు చూసి కళ్ళు బైర్లు కమ్ముతాయి. ఆస్పత్రికి వెళ్లాలంటేనే రోగులు భయపడే రోజులు ఇవి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా టీ హబ్ పేరిట జి జి హెచ్, ఎంసిహెచ్, సిహెచ్సి, పీహెచ్సీ సెంటర్లలో తెలంగాణ డయాగ్న స్టిక్ సెంటర్లు తెరిచింది. దీనివల్ల



సామాన్య ప్రజలకు దీర్ఘకాలిక రోగులకు ఎంతో ఉపయోగంగా ఈ టి హబ్ ఉపయోగపడిన చెప్పవచ్చు. వనపర్తి జిల్లా విషయానికి వస్తే జిల్లా వ్యాప్తంగా ఈ సేవలను సామాన్యులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ సేవలను ఉపయోగించుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ130 రకాల ఉచిత రక్త పరీక్షలు చేయించుకుని హైదరాబాద్, కర్నూల్ లాంటి కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు ఉచిత రక్త పరీక్షల వల్ల తమకు వేలలో ఆదాయం ఆదావుతుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమరచింత డిఎంఆర్ పిహెచ్సి లో ల్యాబ్ టెక్నీషియన్ రాజు ఆధ్వర్యంలో 2024 జనవరి నుండి డిసెంబర్31 వరకు ఈ దవఖానాలోలో అమరచింత పరిసర గ్రామ ప్రజలు తెలంగాణ గవర్నమెంట్ ఏర్పాటు చేసినటువంటి టి హబ్ సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. జనవరి నుండి డిసెంబర్ వరకు ఈ యొక్క సేవలను ఉపయోగించుకున్న వారు 1836 మంది ఉపయోగించుకున్నారు అందులో ప్రాముఖ్యమైనటువంటి పరీక్షలను ఉపయోగించుకున్నారు. అందులో ముఖ్యంగా థైరాయిడ్ ప్రొఫైల్ 1613, అలాగే రీనెల్ ఫంక్షన్ టెస్ట్ 1527 ,అలాగే లివర్ ఫంక్షన్ టెస్ట్ 1590, అలాగే లిపిల్ ప్రొఫైల్ 1613, అలాగే క్యాల్షియం టెస్ట్ 1470, అలాగే సి బి పి టెస్ట్ 1772, అలాగే యూరిక్ యాసిడ్ 1317 సి ఆర్ పి 1970, అలాగే షుగర్ టెస్ట్ 1811, %ఎఘ1ఛ% 1772, ఈ యొక్క సేవలను గవర్నమెంట్ ప్రారంభించినందుకు గ్రామ ప్రజలు పట్టణ ప్రజలు చాలా సంతోషించారు. ఈ యొక్క పరీక్షలు వివిధ హాస్పిటల్లో కార్పొరేట్ హాస్పిటల్లో చేయించుకున్నట్లయితే వేళల్లో ఖర్చు అయ్యేవి. ఈ ఖర్చుని గవర్నమెంట్ భరించి నందుకు ప్రజలు ఎంతగానో సంతోషిస్తున్నారని రాజు తెలిపారు. ఈ రిపోర్ట్స్ ను మేము వివిధ కార్పొరేట్ హాస్పిటల్స్ లో కర్నూలు హైదరాబాద్ ఏ హాస్పిటల్ కి వెళ్లి చూపించిన కూడా ఈ రిపోర్ట్స్ చూసి చాలా మంచిగా ఉన్నావని డాక్టర్ చెప్పి ఈ రిపోర్ట్స్ ఆధారంగానే మాకు మందులు ఇవ్వడం జరుగుతుంది ప్రజలు తమ వద్ద అంటున్నారని అన్నారు. ఇంతకుముందు ఆ హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు అక్కడే టెస్టులు చేసుకుని మెడిసిన్ తీసుకోవాలంటే చాలా ఖర్చు అయ్యేది ఈ ఖర్చు మిగలడం వల్ల మేము అప్పుల నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపారు.ప్రతినెల పిఎస్ లో పరీక్షలు చేయించుకొని ఈ రిపోర్ట్స్ ని కార్పొరేట్ హాస్పిటల్ లో చూయించుకొని మెడిసిన్ తీసుకుంటున్నాం. ఈ సందర్భంగా డాక్టర్ రూప, డాక్టర్ దీపిక, డాక్టర్ నికిత, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ డయాగ్నస్టిక్ రాష్ట్రవ్యాప్తంగా తినడం వల్ల పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ప్రజలు పీహెచ్ ల ను సందర్శించి130 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని సూచించారు.

**రుక్మిణి, అమరచింత**



నా పేరు రుక్మిణి అమరచింత గ్రామ వాసిని నాకు థైరాయిడ్ కొలెస్ట్రాల్ ప్రాబ్లం వల్ల ప్రతి నెల కార్పొరేట్ హాస్పిటల్లో రక్త పరీక్షలు చేయించుకున్న ఎన్నో వేల రూపాయలు ఖర్చయిపోయాయి. తెలంగాణ టీ హబ్ ద్వారా గత కొన్ని నెలలుగా రక్త పరీక్షలు ఉచితంగా చేసుకోవడం వల్ల నాకు ఎంతో డబ్బు ఆదాయం అయింది. ఇక్కడ రక్తపరీక్షలు చేయించుకుని హాస్పిటల్ కి వెళ్లి అక్కడ వైద్యం చేయించుకున్నాను. రక్త పరీక్షలు ఉచితంగా చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**నా పేరు పద్మ అమరచింత**



నాకు గత 15 సంవత్సరాలుగా మోకాళ్ల నొప్పులు థైరాయిడ్ ప్రాబ్లంతో ఇబ్బంది పడుతున్నాను. అమరచింత డిఎంఆర్ఎం ఆస్పత్రిలో కొన్ని నెలలుగా అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసుకొని కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాను. ఇక్కడ రక్త పరీక్షలు చేసుకోవడం వల్ల నాకు వేళలో డబ్బు ఆదా అయ్యింది. తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

## "జనం రిపోర్టర్"క్యాలెండర్ ఆవిష్కరణ..





పొన్నూరు జనవరి 2. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోనీ పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం పొన్నూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు 2025 సం."జనం రిపోర్టర్"దినపత్రిక క్యాలెండర్ ను మీడియా మిత్రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తోట రాంబాబు మాట్లాడుతూ ప్రజాసమస్యల పై నిరంతరం కథనాల రాస్తూ వాటి పరిష్కారానికి బాటలు వేస్తున్న జనం రిపోర్టర్ దినపత్రిక దశ దిశల వ్యాప్తి చెంది దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది మరింతగా అభివృద్ధి చెందుతూ ప్రజలకు చేరువవ్వాలన్నారు. జనం రిపోర్టర్ దినపత్రిక యాజమాన్యం , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జనం రిపోర్టర్ దినపత్రిక ఎడిటర్ మార్పు సాయికుమార్, పొన్నూరు రిపోర్టర్ జి. సత్యపాల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు



రేపల్లె జనవరి 2 జనం రిపోర్టర్: భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలియజేశారు. శుక్రవారం మండలంలోని ఉప్పూడి గుడ్డికాయలంక గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరిగాయి ఈ సందర్భంగా తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు ఉన్నవారు రాతపూర్వకంగా సదస్సుకు అందజేస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో పరిష్కారం చేయడం జరుగుతుంది తెలియజేశారు. ఉప్పూడి గ్రామపంచాయతీలో స్పెషల్ డ్రైవ్ గా రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి, ఆర్ఐ రాంబాబు, దేవదాయ శాఖ ప్రతినిధి మండల సర్వేయర్లు గ్రామ సర్వేలు అటుకు శాఖ అధికారులు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పాల్గొన్నా...

### సౌత్ జోన్ యూత్ ఫెస్టివల్‌లో

## సత్తాచాటిన విజ్ఞాన్స్ విద్యార్థులు



పొన్నూరు జనవరి 2. జనం రిపోర్టర్: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన 38వ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఇంటర్ - యూనివర్సిటీ సౌత్ జోన్ ఫెస్టివల్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేశారు. అభినందన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాలుగు రోజులు పాటు నిర్వహించిన 38వ ఏఐయూ ఇంటర్ - యూనివర్సిటీ సౌత్ జోన్ ఫెస్టివల్‌లో తమ విద్యార్థులు పాల్గొని మొత్తం 12 బహుమతులను సాధించారని వెల్లడించారు.



వెస్ట్రన్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్ ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ, వెస్ట్రన్ వోకల్ సోలో, ఎలక్యూషన్, స్కిట్, మైమ్, ఫోక్ ఆర్కెస్ట్రా, డిబేట్, కార్టూనింగ్, రంగోలి విభాగాల్లో సత్తాచాటి బహుమతులు గెలుపొందారని తెలియజేసారు. వెస్ట్రన్ ఇన్స్ట్రుమెంటల్ సోలో, వన్ యాక్ట్ ప్లే, కొలాజ్ కాంపిటీషన్, కల్చరల్ ర్యాలీ విభాగాల్లో అద్భుత ప్రదర్శనలతో అదరగొట్టిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యారని వెల్లడించారు. వీరికి నోయిడాలోని అమిటీ యూనివర్సిటీలో మార్చి 3 నుంచి 7వ తారీఖు మధ్యలో జాతీయస్థాయి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులతో పాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, మెంటర్‌లు అభినందించారు.

## 19వ డివిజన్ బిజెపి, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....





రామగుండం / **జనవరి 2(జనం రిపోర్టర్):** 8 ఇంక్ లైన్ కాలనీ,19వ. డివిజన్ కు చెందిన టిఆర్ఎస్, బిజెపి పార్టీకి చెందిన నాయకులు, వార్డు సభ్యులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి,తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో 100 మంది బిఆర్ఎస్, బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరారు. రామగుండం శాసనసభ్యులు వీరిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## నగరం మండలంలో రెండు మర్డర్లు జరగడంతో ఉలిక్కిపడిన ప్రజానీకం

రేపల్లె జనవరి 2 జనం రిపోర్టర్ : నగరం మండలంలో రెండు మర్డర్లతో ఉలిక్కిపడుతున్న ప్రజలు.గురువారం రాత్రి చిన్నమట్లపూడిలో జరిగిన మర్డర్ గురించి మరువక ముందే, నగరం నుండి బాపట్ల వెళ్లే రోడ్డు లోని ఈదుపల్లి సమీపంలో ఆక్స్ఫర్డ్ స్కూలు దగ్గరలో నాలుగు రోజుల క్రితం చంపి పాతిపెట్టిన మరో శవం బయటికి వచ్చింది. ఇప్పుడు పోలీసులు దీనిపై ఆరాధిస్తున్నారు. ఈ విషయం బయటికి రావటంతో మండల ప్రజలు కలవర చెందుతున్నారు చిన్నమట్లపూడి గ్రామంలో జరిగిన హత్య కేసులో మృతురాలి భార్య శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని మార్చురీకి తరలించారు నగరం మండలం ఈదుపల్లి రహదారి వద్ద పూడ్చిన మృతదేహం లభించుకోవడంతో పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ విషయాల్లోనే మార్చురీకి తరలించారు సీఐ సురేష్ బాబు తన సిబ్బందితో ఘటన స్థలాలను పరిశీలన చేసి వచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు

## సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




అమరచింత వనపర్తి జనవరి 2 జనం రిపోర్టర్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ మాస్ లైన్ నాయకులు లబ్ధిదారులతో కలిసి గురువారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 500 కు గ్యాస్ సిలిండర్ అని చెప్పి ఇప్పటివరకు ప్రభుత్వం లబ్ధిదారులకు వారి అకౌంట్లో డబ్బు జమ చేయలేదని మాస్ లైన్ మండల కార్యదర్శి కే రాజన్న ఆరోపించారు. అలాగే విద్యుత్ జీరో బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించాలని రెండు గంటల పాటు కార్యాలయం ముందు బయట ఇచ్చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ప్రసాద్ డివిజన్ కార్యదర్శి గణేష్, పట్టణ కార్యదర్శి సామేలు, డివిజన్ నాయకులు సి,రాజు, ప్రేమరత్నం, కురుమన్న, మస్లామని తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికులు న్యాయపోరాటం

### సిఐటియు నాయకుడి అరెస్టు నిరసిస్తూ ఏలేశ్వరంలో రాస్తారోకో




ఏలేశ్వరం, జనవరి 2, జనం రిపోర్టర్: ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ అర్ధాంతరంగా మూసివేసి 409 మంది రోడ్డున పడ్డ కార్మికుల తరపున 47 రోజులుగా పోరాటం చేస్తున్న సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో కార్మికులు బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషు బాబ్జి మాట్లాడుతూ జీడిపిక్కల ఫ్యాక్టరీని మూసివేయడంతో రోడ్డును పడ్డ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్వహిస్తున్న ఆందోళనలకు రొంగల ఈశ్వరరావు నాయకత్వం వహిస్తున్నారనే అక్రమ కేసు పెట్టి మంగళవారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఉంచారని ఆరోపించారు. యాజమాన్యం ప్రజాప్రతినిధులు ఒత్తిడి మేరకు కేసు నమోదు చేశారని, నాయకుడు పై కేసు పెడితే కార్మికులు ఉద్యమాన్ని నిలిపివేస్తారని కుటిల ప్రయత్నాలు సాగవు అన్నారు. సిఐటియు నాయకులు అక్రమ కేసులకు భయపడేది లేదని ఆయన హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2 న జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఈ నెల ఐదున చలో కలెక్టరేట్ నిర్వహిస్తామన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్కు చేరుకొని నిరసన చేపట్టి అనంతరం పోలీస్ సిబ్బందితో అక్రమతి కేసు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగుల ఈశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, ఎస్ కే పద్మ, నెక్కిళ్ళ శ్రీను, కొల్లి సతీష్ కుమార్, నిట్ల శ్రీను జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మిక నాయకులు ఏ వీరబాబు చక్రధర్ గోవిందు, ధర్మాజీ, లోవరాజు, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, వరలక్ష్మి, సత్య, చంటి కార్మికులు ఉన్నారు.

## దేవాలయాలు,సనాతన ధర్మం పరిరక్షణ కోసం

### బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ కరపత్రాలు వితరణ



ఏలేశ్వరం,జనవరి 2,జనం రిపోర్టర్: హైందవ దేవాలయాలు,సనాతన ధర్మం పరిరక్షణ కోసం ఈ నెల 5 న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం సభకు హిందువులు తరలి రావాలని, బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ చిన్నింపేట లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లపు సూర్యనారాయణ పాల్గొని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఆధీనం లో ఉన్న హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించి,హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని కోరారు. భారీ బహిరంగ సభకు 10 లక్షల మంది హిందూ బంధువులు హాజరైతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం నీటి సంఘం డైరెక్టర్ దాడి అప్పాజీ, మళ్ళ రాణి, యల్లపు వరలక్ష్మి, అజయ్,కుమారి పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక సోదరుడు పైడిపల్లి ప్రభాకర్ కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే....

దేశానికి రక్షణగా ఉన్న సైనికులు,దేశానికి వెలుగు ఇస్తున్న నా సింగరేణి, ఎన్టీపిసి కార్మికులు సమానమే....

-ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్...



రామగుండం/ **జనవరి 2(జనం రిపోర్టర్):** గోదావరిఖని ఒ సి పి – 3 లో సింగరేణి కార్మికుడి గా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందుతున్న కార్మిక సోదరుడు పైడిపల్లి ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రామగుండం నియోజకవర్గం ను గత పాలకులు బొందల గడ్డ చేసి నిర్వీర్యం చేసి, మన సింగరేణి వనరులు దోసుకుని, మనకు రావలసిన వాటా కూడా మన ప్రాంతం కోసం ఖర్చులు చేయడానికి మనసు లేని మోడీ, కేడి గాళ్ళు వాళ్ళు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో 2ఐ800 విద్యుత్ ప్లాంట్ కోసం నిధులు కేటాయింపు చేస్తే ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, ఆనాటి మన చేతకాని ఎమ్మెల్యే వల్ల ప్రాజెక్టు పక్క రాష్ట్రాలకు వెళ్ళింది. పదవి ఉన్న లేకున్నా రామగుండం అభివృద్ధి కోసం గత 30 సంవత్సరాలుగా మీకు అండగా ఉంటున్న , అనేకసార్లు ఓటమి చవిచూసిన ఎక్కడ కూడా తగ్గకుండా మీ కోసం నేను నిలబడ్డ, అందుకు ప్రతిఫలం గా నన్ను ఆదరించి, ఆశర్వదించి తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించిన నా కార్మిక సోదరులకు హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. మీ గొంతుక కాదు , ఈ ప్రాంత అభివృద్ధి కోసం చట్ట సభల్లో వాదించి వాటిని సాధించే అవకాశం కల్పించారు మీరు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప- ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మన రామగుండం అభివృద్ధి కోసం వారి సహకారంతో అనేక ప్రాజెక్టులు తీసుకురావడం జరుగుతుంది అని తెలియజేసారు. శ్రీధర్ బాబు బట్టి విక్రమార్క లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి, 3ఐ800 ప్రాజెక్టు అతి త్వరలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. సుమారు గా 30 వేల కోట్లు రూపాయల నిధులు ఇందు కోసం ప్రణాళికలు సిద్ధం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి కి రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలుతెలిపారు . దేశానికి సైనికులు ఏవిధంగా అయితే రక్షణ కవచంలా ఉంటున్నారో అదే విధంగా దేశానికి వెలుగులు ఇస్తున్న నా సింగరేణి , ఎన్టీపిసి కార్మికులు కూడా సైనికులతో సమానం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో సింగరేణి, ఎన్టీపిసి కార్మికుల వేతనాల పెంపు, వారసత్వ ఉద్యోగాల గురించి ఇలా అనేక సమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రసంగించే అవకాశం నాకు రావడం చాలా సంతోషంగా ఉంది అని ఎమ్మెల్యే తెలియజేశారు. 300 కోట్ల రూపాయల నిధులతో రామగుండం నియోజకవర్గంలో సీసీ రోడ్, డ్రైనేజీ, త్రాగునీరు కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రామగుండం లో 1ఐ800 విద్యుత్ ప్లాంట్ ను వచ్చే నెలలో పనులు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని, అటు ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా బండల వాగు ప్రాజెక్టు లోకి నీరు అందించి, ఆ ప్రాంత రైతులకు ఈ ప్రభుత్వం అండగా ఉండబోతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బొందల గడ్డగా మార్చిన రామగుండం నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఈ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు , తెలంగాణ ప్రభుత్వం మనకు అండగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## మార్కెట్ పాల కవర్గ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం

### హాజరుకానున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



అమరచింత మక్తల్ జనవరి 2 జనం రిపోర్టర్: ఎప్పుడెప్పుడా అని మక్తల్ నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న మక్తల్ మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధమైంది. శుక్రవారం రోజు ఉదయం 11:15 నిమిషాలకు జరిగే మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. మంత్రి బిజీ షెడ్యూల్ లో భాగంగా శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు మక్తల్ పట్టణ శివారులోని పెద్ద చెరువు సమీపంలోని దండు క్రాసింగ్ వద్దకు చేరుకుంటారని, అక్కడికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి భూత్పూర్ గ్రామానికి మంత్రి వెళ్లి అక్కడ పునరావస పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని అన్నారు. అనంతరం 11 గంటలకు మక్తల్ మార్కెట్ కార్యాలయం వద్ద జరిగే నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి జూపల్లి తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు,ఇతథ ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా గవినోల్ల రాధా లక్ష్మారెడ్డి , వైస్ చైర్మన్ గా గణేష్ కుమార్ ఇతర సభ్యులు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మంత్రి భోజనం చేసుకొని మధ్యాహ్నం రెండు గంటలకు దేవరకద్ర నియోజవర్గంలో జరిగే కార్యక్రమాలకు జూపల్లి కృష్ణారావు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని సమస్యలతో పాటు ముంపు గ్రామాలైన భూత్పూర్ ,నేరేడు గోమ్ లకు సంబంధించి ఇంకా నోటిఫికేషన్ విడుదల కావాల్సి ఉందని దీనిపై మంత్రితో చర్చిస్తామని తెలిపారు. ఇప్పటికే ముంపు గ్రామాలైన అనుగొండ, అంకెనపల్లి దాదన్ పల్లి లకు ముంపు కింద ఇంకా నిధులు కేటాయించాల్సిందని, అదేవిధంగా సంగంబండ ఉజ్జలిలకు సైతం కొన్ని నిధులు పెండింగ్లో ఉన్నాయని, అన్నింటిపైన మంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి ,గవినోళ్ల గోపాల్ రెడ్డి, ఏ రవికుమార్, గాయత్రి అనిల్, శివరాం రెడ్డి , అబ్దుల్ రెహమాన్, శంషుద్దీన్, అస్మద్దీన్, నాగరాజ్ , కావలి రాజేందర్ ,బోయ నరసింహ, గడ్డం రమేష్, చెన్నయ్య గౌడ్, గుంతలి రవి, వేణు గౌడ్, మల్లేపల్లి రవీందర్, వాకిటి భాస్కర్ , అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్....



రామగుండం / **జనవరి 2(జనం రిపోర్టర్):** పాలకుర్తి మండలంలో గ్రామాల్లోని వరి పొలంలో నాట్లు వేస్తున్న రైతులని రైతు కూలీలని కలుస్తూ, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ నూతన సంవత్సరంలో వారికి ఆ దేవుని ఆశీస్సులు ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకురావాలని కోరుకోవడం జరిగింది.

## జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



ఆత్మకూరు వనపర్తి జనవరి 2 జనం రిపోర్టర్: ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్ జిల్లా విద్యాధికారి డిఈఓ అంజయ్య వారం ఆకస్మికంగా తనిఖీ జరిపారు. కళాశాలలో విద్యార్థుల మూత్రశాల లను, ప్రయోగశాలలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన కళాశాల విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మార్చ్ లో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో విద్యార్థులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అధ్యాపకులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షలకు సిద్ధమయ్యేటట్లు తర్ఫీదు నివ్వాలని సూచించారు. ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇప్పటి మాదిరిగానే ముందుండాలని లెక్చరర్స్ కు సలహాలు ఇచ్చారు. కళాశాలలో విద్యార్థులు నూతన సంవత్సరము సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్ర అంజయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం .భాగ్య వర్ధన్ రెడ్డి అధ్యాపకులు టి జె విశ్వేశ్వర్ రాఘవేంద్రరావు, ఎం వీణ, ఎం లలితమ్మ, ఎ కురుమూర్తి, కె చైతన్య రాణి, సునీల్ కుమార్ రెడ్డి, పావని, రాఘవేందర్, బాలకృష్ణ, బుచ్చయ్య, రామన్ గౌడ్, సతీష్ కుమార్, విమల, అనిత మరియు కళాశాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## దెబ్బతిన్న రోడ్ల పునఃనిర్మాణంపై దృష్టి

### ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ప్రత్తిపాడు, జనవరి 02,జనం రిపోర్టర్: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము ప్రత్తిపాడు మండలంలో వివిధ గ్రామాలకు చెందిన రహదారులు పూర్తిగా ధ్వంసం కావడంతో నియోజక వర్గ శాసనసభ్యురాలు దెబ్బతిన్న రోడ్ల పునఃనిర్మాణంపై దృష్టి సారించారు. దెబ్బ తిన్న రోడ్లు నిర్మాణములకు అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా విజయవంతం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.అందులో భాగంగా ఈరోజు ప్రత్తిపాడు మండలం లో ఉత్తర కంచి, పెద్దపాలెం గ్రామాలకు చెందిన గ్రామస్తులు ప్రత్తిపాడులో ఎమ్మెల్యే ఇంటికి తరలివచ్చి ఎమ్మెల్యే సత్య ప్రభను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ జయహో అంటూ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మండలంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు నిర్మాణమునకు అవసరమైన నాలుగు కోట్ల రూపాయలను ఎమ్మెల్యే మంజూరు చేయించారు అన్నారు. ఉత్తర కంచి నుండి పెద్దిపాలెం వరకు సి.సి రోడ్ (2.10 కిలోమీటర్) నిర్మాణంకు 1 కోటీ 50 లక్షల రూపాయలు, పెద్దిపాలెం నుండి గోకవరం వరకు సీసీ రోడ్డు (0.90 కిలోమీటర్)-మరియు బీటీ రోడ్ (1.50 కిలోమీటర్) నిర్మాణాలకు 1 కోటి 30 లక్షల రూపాయలు, గోకవరం, వేములపాలెం నుండి రౌతుపాలెం వరకు బీటీ రోడ్డు (1 కిలోమీటర్) నిర్మాణమునకు 40 లక్షల రూపాయలు, లంపక లోవ ఆర్ అండ్ బి నుండి రాయవరం వరకు బీటీ రోడ్డు (2.50 కిలో కిలోమీటర్) నిర్మాణమునకు 80 లక్షలు రూపాయలు మంజూరు చేయించారన్నారు.. ఎప్పటినుండో రోడ్డు ధ్వంసం అవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కి రుణపడి ఉంటాను అన్నారు..



## పి ఎం కిసాన్ సమ్మాన్ నిధిని రూ.6 వేల నుండి రూ.10 వేలకు పెంచడం హర్షనీయం..!!

### సారా జగన్ బీజేపీ జిల్లా కార్యదర్శి.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: జనవరి 2 (జనం రిపోర్టర్): గతంలో 6వేల రూపాయలు ఉన్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధినీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నూతన సంవత్సరం కానుకగా 10 వేల రూపాయలకు పెంచడం హర్షనీయం అని బీజేపీ వికారాబాద్ జిల్లా కార్యదర్శి హర్షం వ్యక్తం చేశారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల పట్ల నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వకి ఉన్న గౌరవానికి ఇది నిదర్శనం అని అన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు రైతు భరోసా పెంచుతాం అని కాలక్షేపం చేస్తూ రైతులను మోసం చేస్తుంది అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు కావాలని రైతులకు వ్యతిరేఖంగా కేంద్రం పనిచేస్తుందని పని గట్టుకుని ప్రచారం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 10000 రూపాయలు పెంచడం.ఈ నిర్ణయం ఇది వారికి చెంప పెట్టని అన్నారు.రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలను రైతుల కోసం కేంద్రం ప్రభుత్వం రూపొందిస్తున్నదని ఆయన అన్నారు.దేశం కోసం పని చేసే రైతులకు సైనికులకు ప్రధాని మోడీ అండగా ఉంటారని తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ




ఎటపాకజనవరి 2జనం రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్.... నూతనసంవత్సర (2025)డైరీ, క్యాలండర్ ని...ఎటపాక మండల....ఎంపీడీవో,ఎం ఈ ఓ ఆవిష్కరించారు...... ఈ సందర్భంగా యూటియఫ్ ఎటపాక మండల జనరల్ సెక్రటరీ... కే. శ్రీనివాస్ మాట్లాడుతూ..... మండలం లో వున్నా ఉపాధ్యాయులు అందరికి... నూతన సంవత్సర మరియుసంక్రాతి శుభాకాంక్షలు తెలియజేసారు....ఈ కార్యక్రమం లో అధ్యక్షులు విజయ్, మరియు బద్ది. ప్రసాద్,ఎస్ రాజేంద్రప్రసాద్,బాలకోటయ్య, రమాదేవి. రత్నరావు.... తదితర ఉపాధ్యాయ వర్గం... పాల్గొన్నారు

### ఈ నెల 4న మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా

## మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

ఏర్పాట్లను పరిశీలించిన ఇంటర్మీడియెట్ విద్య డైరెక్టర్ డా. కృతికా శుక్లా, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ / **జనవరి 2(జనం రిపోర్టర్):** ఈ నెల 4వ తేదీ శనివారం పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేశ్... డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో కళాశాలలో కార్యక్రమానికి చేస్తున్న ఏర్పాట్లను గురువారం ఇంటర్మీడియెట్ విద్య డైరెక్టర్ డా. కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ మునిసిపల్ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర తదితరులు పరిశీలించారు. ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కళాశాల ప్రాంగణంలో చేస్తున్న వేదిక వంటి ఏర్పాట్లను పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులతోనూ వర్చువల్‌గా మంత్రి మాట్లాడనున్న నేపథ్యంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేశ్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయనున్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతానికి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్య అధికారి సి.శివ సత్యనారాయణరెడ్డి, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న దద్దాల



(కనిగిరి జనవరి 2 జనంరి పోర్టర్ ): గురువారం ఒంగోలు జడ్పీ కార్యాలయంలో జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ జిల్లా పరిషత్ చైర్మన్ బూచే పల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హనుమంతునిపాడు జడ్పీటిసి సభ్యులు మరియు కనిగిరినియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పిసి పల్లి లో డయాలసిస్ రోగులకోసం డయాలసిస్ సెంటర్ నీ ఏర్పాటు చేయాలి కోరారు. అలానే జడ్పీ స్కూల్స్ ల్లో వాచ్ మెన్ లను మార్చవద్దు అని జడ్పీ సీఈఓ , జడ్పీ చైర్మన్ విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, పిసిపల్లి జడ్పీటీసీ పెద్దిరెడ్డి ఓకే రెడ్డి తదితరులు పాల్గొన్నారుఉన్నారు

## సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కనీస పెన్షన్ 10000 రూపాయలు అందే విధంగా ఉండాలి....

ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్...



రామగుండం/ **జనవరి 2(జనం రిపోర్టర్):** తిలక్ నగర్ ఐఎఫ్టియు కార్యాలయం లో సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలపై ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ పాల్గొని, సింగరేణిలో రిటైర్డ్ అయిన కార్మికులు 500 పెన్షన్ నుండి పదివేల పెన్షన్ వరకు తీసుకుంటున్న కార్మికులు వారి యొక్క కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారు. హాస్పిటల్ ఖర్చులు, ఇంటి అద్దెలు, నిత్యవసర వస్తువుల పెరుగుదల మూలంగా వారికి వచ్చే పెన్షన్ సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా సింగరేణి వైద్య సదుపాయంలో కూడా అనేక ఏకపక్ష ధోరణి వ్యవహరిస్తా ఉంది, అధికారులకు 20 లక్షల వరకు వైద్య ఖర్చులకు ఇస్తా ఉంది అదేవిధంగా వారికి ఓపి ట్రీట్మెంట్ లో కూడా రిటైర్డ్ అయిన అధికారులకు ప్రాధాన్యత. ఇచ్చినట్లుగా, రిటైర్డ్ అయిన కార్మికునికి ప్రాధాన్యత లేదు కార్మికుడు ఓపి ట్రీట్మెంట్ కు వెళితే మాత్రలు ఇవ్వడం పంపివ్వడము జరుగుతున్నది. అదేవిధంగా రిటైర్డ్ అయిన కార్మికునికి వారి కుటుంబానికి ఎనిమిది లక్షల నుండి పదిలక్షల వరకు పెంచుతామని, మన రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటించారు, కానీ అది ఇప్పటివరకు అమల్లోకి రాలేదు.ఎనిమిది లక్షల నుండి పది లక్షల వరకు వెంటనే అమలు చేయాలని,అదేవిధంగా సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వాటర్లను రిటైర్డ్ అయిన కార్మికులకు కేటాయించాలని వారు కోరారు .ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు దాముక లచ్చన్న, గోదావరిఖని రిటైర్డ్ అయిన కార్మికుల పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా ఎల్లయ్య, ఉపాధ్యక్షులు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి ఖాసిం, సహాయ కార్యదర్శి రాములు, కోశాధికారి సిహెచ్ ఐలయ్య ,కార్యవర్గ సభ్యులు బి.రామ్ చందర్, గంధం రాజయ్య, ఇల్లందుల ముత్తయ్య, వి శంకర్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/ **జనవరి 2(జనం రిపోర్టర్):** నందిగామ పట్టణం శ్రీ రామలింగేశ్వర నగర్ అయ్యప్ప స్వామి దేవాలయమునకు సమీపంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్ ను కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి క్రికెట్ టోర్నమెంట్ కు విచ్చేసిన పురోహిత అర్చకులకు శుభాకాంక్షలు.

## పాఠశాలల యాజమాన్యం కమిటీ

రేపల్లె జనవరి 02 జనం రిపోర్టర్: మండల విద్యాశాఖ అధికారులు ఆర్ శోభా చంద్ ,శేషు గోపాలం అధ్యక్షతన పాఠశాల యాజమాన్య కమిటీ రెండో తారీఖున నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీలు చైర్మన్లు పాల్గొన్నారు. బుధవారం ఎస్ ఎం సి సభ్యుల శిక్షణా కార్యక్రమంలో పాఠశాలల యాజమాన్య కమిటీ ఏర్పాటు, నిర్వహణ ,బాధ్యతలు పాఠశాల అభివృద్ధి ,సామాజిక తనిఖీ ,బాలల పర్యవేక్షణ పై ఆర్పీలు డి హరిబాబు, జె వినయ్ కుమార్, రాజ్యలక్ష్మి ,హుస్సేన్లు శిక్షణ ఇచ్చారు.

# సాంబశివరావు టీడీపీలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు

చంద్రర్లపాడు మండలంలో ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది

కుటుంబ సభ్యునిలా ఆయనతో అనుబంధం మరువలేనిది

కొత్త వెంకట సాంబశివరావు సంస్మరణ సభలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ/ **జనవరి 2(జనం రిపోర్టర్):** చందర్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా, నందిగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా కొత్త వెంకట సాంబశివరావు తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు వెలకట్టలేనివని ఏపీ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. గురువారం చందర్లపాడు మండలం వెలదికొత్తపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబాలపల్లి రమాదేవి మరియు స్థానిక నేతలతో కలసి పాల్గొన్నారు. తొలుత సాంబశివరావు విగ్రహావిష్కరణ చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, సాంబశివరావు తెలుగుదేశం పార్టీలో తనకంటూ ప్రత్యేకత చాటుకున్నారన్నారు. స్వర్గీయ దేవినేని రమణ, ప్రభాకరరావు తో పనిచేసిన మండలంలో ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కార దిశగా ఆయన చూపిన చొరవ మరువలేనిదన్నారు. సాంబశివరావు ని చూస్తే కుటుంబ సభ్యునిలా ఉండేదని, గతంలో కొత్తగా ఎమ్మెల్యే ఐన సందర్భంగా ఏ సబ్జెక్టుపై ఏవిధమైన అవగాహన ఉండాలో ఎలా మాట్లాడాలో ప్రజల సమస్యలపై ఏవిధమైన దృష్టి పెట్టాలో చెప్పేవారని అదేవిధంగా వెలదికొత్తపాలెంలో ప్రజల సమస్యలను పదే పదే తనదృష్టికి తీసుకొచ్చి పరిష్కారదిశగా అడుగులు వేయించారన్నారు. ఇళ్లస్థలాల సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి లబ్ధిదారులకు మేలు చేసారన్నారు. దేవినేని రమణ తో పనిచేసి ఎత్తిపోతలపథకాలను ఈ ప్రాంతానికి తీసుకొచ్చి వాటి ఫలాలను రైతులకు అందించేందుకు చేసిన పని ఎన్నటికీ మరువలేదన్నారు. కొద్ది రోజుల క్రిందట దేవినేని ఉమా, సాంబశివరావు ని పరామర్శించినప్పుడు ఆరోగ్యం కుదటపడి మళ్లీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని ఆశించినా ఫలితం లేకపోయిందని నిజంగా ఆయన లేని లోటు తీర్చలేదని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అన్నారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోమ్ శాఖ మంత్రి అమీషా ను భర్తరఫ్ చేయాలి....

-సిఐటియు జిల్లా కోశాధికారి రామాచారి...




రామగుండం / **జనవరి 2(జనం రిపోర్టర్):** అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోమ్ శాఖ మంత్రి అమీషా భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ, సిఐటియు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలు గురువారం కుందనపల్లి ఐఓసిఎల్, హెచ్పీసీఎల్ డిపోల వద్ద కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి రామాచారి మాట్లాడుతూ , గత ఎన్నికల్లో బిజెపికి 4 00 ఎంపీ సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగ సభలో అనేకమంది నేతలు మాట్లాడినా సంఘటన లున్నాయి , పూర్తిస్థాయి మెజార్టీ రాకపోయినప్పటికీ దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజలను ఛీల్చే విధంగా మతోన్మాది అంటారు. దేశంలో ముందుకు తీసుకెళ్తున్నారు. కులం మతం భాష ప్రాంతీయ లింగ%శీ% పేర్లతో విభజించే కుట్రలను ప్రజలు ప్రతిగటిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఏకంగా రాజ్యాంగం మీద దాడికి పునుకున్నారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ను వివాదాల్లోకి లాగే ప్రజల మధ్యన వివాదం సృష్టించి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. కావున కార్మికులు, ప్రజలు, లౌకికవాదులు, బీజేపీ కుయుక్తులను గ్రహించి , రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు కార్మికులు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎం.రామాచారి, సంతోష్ ,సంపత్, అశోక్ పాల్గొన్నారు.

## కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి



రేపల్లె జనవరి 02 జనం రిపోర్టర్: జనవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జయప్రదం చేయాలని యూటియఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు జే వినయ్ కుమార్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్ బాపయ్య అన్నారు. బుధవారం నిజాంపట్నంలో స్వర్ణోత్సవ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమర జీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయా సాధన లక్ష్యంగా ఏర్పడిన యూటీఎఫ్ విద్యారంగ వికాసము ,ఉపాధ్యాయ సంక్షేమం తద్వారా సమాజాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రాంతీయ, మేనేజ్మెంట్ క్యాడర్ సంకుచిత అడ్డుగోడాలను బద్దలు కొట్టి సూత్రబద్ధ వైఖరి, అవిశ్రాంత పోరాటాలు ,ఆర్థిక క్రమశిక్షణ సమరశీల స్వతంత్ర కార్యచరణతో రాష్ట్ర నలువైపులా యూటీఎఫ్ విస్తరించిందని ,ఉపాధ్యాయులకు అనేక రాయితీలు సాధించి పెట్టి రాష్ట్రంలో అగ్రగామి ఉపాధ్యాయ సంఘం గా యూటీఎఫ్ ఎదిగిందని వారన్నారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాల గడిచిన నేపథ్యంలో కాకినాడలో 20వేల మందితోజరగబోతున్న మహాసభలకు ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు వై శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం డి హుస్సేన్, గౌరవాధ్యక్షులు సిహెచ్ గణేష్ రావు, జిల్లా కౌన్సిలర్స్ డి హరిబాబు ,అబుల్ మాలిక్, కొండలరావు, సుభాని ఖాన్, ఓ మహేశ్వరరావు, చెన్ను సందీప్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో పెండింగ్ చలానాల రికవరీ కార్యక్రమం నిర్వహించిన సీఐ వై.వి ఎల్ నాయుడు.




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ / **జనవరి 2(జనం రిపోర్టర్):** ఎన్ టీ ఆర్ జిల్లా కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు ఆదేశాల తో డి. ఎస్.పి వారి సూచనలు మేరకు ఆర్ టి వో పూర్ణిమ. సి.ఐ వై. వి. లచ్చు నాయుడు ఆధ్వర్యంలో ఎస్.ఐ అభిమన్యు వారి సిబ్బందితో నందిగామ పట్టణంలోని వై జంక్షన్ వద్ద డ్రోన్ కెమెరాతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలనా రికవరీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు వాహనాలను తనిఖీ చేసి పెండింగ్ చలానాలను రికవరీ చేయడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో ఆర్. టీ.వో. పూర్ణిమ మాట్లాడుతూ మీ వాహనాలపై ఏమైనా చలానాలు పెండింగ్ ఉన్న యెడల తక్షణమే పెండింగ్ చలానాలను మీ సేవ ద్వారానో ఫోన్ పే ద్వారానో తక్షణమే చెల్లించాలని అట్లు చెల్లించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## పేదవారికి అండగా దేవా ఫౌండేషన్....

నూతన సంవత్సరం సందర్భంగా పేద చిన్నారులతో కేకు కట్టింగ్ చేయిస్తున్న దేవా ఫౌండేషన్....




రామగుండం /**జనవరి 2(జనం రిపోర్టర్):** నూతన సంవత్సరం సందర్భంగా కరీంనగర్లోని 25వ. డివిజన్లో దేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులతో కేకు కట్టింగ్ చేయిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ సంకనపల్లి దేవదాస్, ఫౌండేషన్ నెంబర్ వినోద దేవి. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సంకనపల్లి దేవదాస్ మాట్లాడుతూ, ఈ యొక్క ఫౌండేషన్ స్థాపించి కొద్ది కాలమైనా వివిధ కార్యక్రమాలు చేస్తూ పేదవారు, పేద వితంతువులు,పేద విద్యార్థుల కు అండగా ఉండాలనేది ఈ యొక్క ఫౌండేషన్ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవా ఫౌండేషన్ చైర్మన్ సంకనపల్లి దేవదాస్, ఫౌండేషన్ నెంబర్ వినోద దేవి, చిన్నారులు పాల్గొన్నారు.




## ఆకుల విజయ్ కుమార్ నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వెలుగు సిబ్బంది



నార్పల /**జనవరి 2(జనం రిపోర్టర్):** మండల కేంద్రంలోని ఆకుల బాబు టీడీపీ పార్టీ కార్యాలయంలో వెలుగు సిబ్బంది ఏపీఎం తిప్పమ్మ మరియు సిసీలు రత్నకుమారి,నాగప్ప, రామచంద్ర, రామకృష్ణ యానిమేటర్లు, సురేష్, షబానా, పోలయ్య, వెంకటరెడ్డి, అకౌంటెంట్ కోటేశ్వరి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## పోరాట యోధుడు కామ్రేడ్ ఏబీ బర్ధన్

బర్ధన్ ఆశయ బాటలో నడవాలి.....

సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే. కనకరాజ్.....




రామగుండం /**జనవరి 2(జనం రిపోర్టర్):** పోరాట యోధుడు కామ్రేడ్ బర్దన్ ఆశయ సాధనలో ముందు సాగాలని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే కనకరాజ్ అన్నారు. గురువారం నాడు స్థానిక భాస్కరరావు భవన్లో కామ్రేడ్ ఏబి బర్ధన్ తొమ్మిదవ వర్ధంతిని, సిపిఐ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గౌసిక మోహన్,జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గౌతం గోవర్ధన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ లు బర్ధన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సెప్టెంబరు 25 1924 న బ్రిటిష్ ఇండియాలోని బెంగాల్ ప్రెసిడెన్సీకి చెందిన బరిసాల్ లో జన్మించిన బర్ధన్ తన 15వ. యేట నుండి కమ్యూనిస్టు భావాలను కలిగియుండి నాగపూర్ వెళ్ళారనీ తెలిపారు. ఆయన 1940 లో నాగపూర్ విశ్వవిద్యాలయం లోని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ లో చేరారనీ, ఆ కాలంలో నిషేదింపబడిన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా లో అదే సంవత్సరం చేరారనీ, ఆయన నాగపూర్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘ అధ్యక్షునిగా కూడా వ్యవహరించారనీ, ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీలను కూడా పొందారని తెలిపారు.ఆ తర్వాత కార్మిక నేతగా పలు ఉద్యమాలు చేపట్టి 20 సార్లు అరెస్టయ్యారనీ నాలుగేళ్లకుపైగా జైలు జీవితం గడిపారనీ తెలిపారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, 1957లో మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో నాగ్పుర్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారన్నరు. సీపీఐ అనుబంధ కార్మిక సంఘమైన ఏఐటీయూసీకి అధ్యక్షునిగానూ పనిచేశారనీ తెలిపారు. పార్టీ శ్రేణులకు ఆయన తన విలువైన సూచనలిస్తూ వచ్చారు . కాంగ్రెస్, భాజపాయేతర పక్షాలను థర్డ్ ఫ్రంట్ పేరుతో ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్ధన్ విశేషంగా కృషి చేశారనీ,సంకీర్ణ శకంలో కీలక పాత్ర1957లో ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించిన బర్ధన్. అదే ఏడాది మహారాష్ట్ర శాసనసభకు నాగ్పూర్ నుంచి పోటీచేసి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారనీ తెలిపారు. ఢిల్లీలోని సీపీఐ ప్రధాన కార్యాలయంలో నివసిస్తున్న బర్ధన్ కు బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో 2016 జనవరి 2 న మరణించారని తెలిపారు.నిరాడంబర జీవితాన్ని అనుభవించిన కామ్రేడ్ బర్ధన్ మనందరికీ ఆదర్శనీయుడని ఆయన ఆశయ సాధనలో ముందు కు సాగాలని వారన్నారు.ఈ వర్ధంతి సభలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ల పెల్లి మల్లయ్య,మడికొండ ఓదెమ్మ, బి.కనకయ్య,మార్కపురి సూర్య, టి.రమేష్ కుమార్,ఎం ఎ గౌస్, సిరిసిల్ల మల్లేష్,జైపాల్ రెడ్డి, కల్వల జగన్,రాజేశ్వరరావు, గాంగారపు చంద్రయ్య, లక్ష్మి నారాయణ,రేణుక,భాగ్య ,కొత్తూరు రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో గుర్తు తెలియని శవం



రేపల్లె జనవరి 02 జనం రిపోర్టర్ : నగరం మండలం ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రక్కన గుర్తుతెలియని మగ శవమును పొట్టే హరిబాబు వైస్ 54 సంవత్సరాలు జాంద్రపేట చీరాల వాసిగా గుర్తించబడింది సదరు మృతుడు 21 12 2024న తన బావగారిల్లు అయిన ఈదుపల్లికి వచ్చినాడు సదరు మృతుడు అవివాహితుడై ఉండి మద్యమతుకు బానిసై 24 గంటలు తాగుతూ తూలుతూ ఉంటూ ప్రమాదవశాత్తు సదురు కాలువ గట్టు నుంచి పడిపోయి గొంతు ఆరి మృతి చెంది నాడని వారి భావ చింతల ఆనందయ్య ఈదుపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది.

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్....



రామగుండం /జనవరి 2(జనం రిపోర్టర్): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని గురువారం రామగుండం నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైనటువంటి పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా



అదనపు కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే, మంథని ఆర్డీవో ను అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ కలిసి, ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అంతర్గాం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి,మండలంలోని సమస్యలను వెంటనే పరిష్కారం చేసి మండలం అభివృద్ధికి తోడ్పడాలని, అంతర్గాం మండల ప్రజల పక్షాన ప్రత్యేకంగా వారిని కోరడం జరిగిందని అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూమ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మారమ్మ ఆలయానికి గ్రామకంఠం స్థలం కేటాయించాలి



నందలూరు, జనవరి 2, జనం రిపోర్టర్: మండలంలోని నాగిరెడ్డి పల్లె గ్రామంలో వెలసిన శ్రీ మారమ్మ తల్లి ఆలయం ఎదురుగా ఉన్న గ్రామకంఠంలోని 8 సెంట్లు స్థలాన్ని ఆలయానికి కేటాయించాలని ఆలయ కమిటీ వారు రెవిన్యూ సదస్సులో విన్నవించారు. గురువారం నాగిరెడ్డిపల్లె మూడవ సచివాలయంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. అదేవిధంగా మూసివేసిన ఆల్విన్ కర్మాగారంలో ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని, ప్రస్తుత యజమాని అందుకు అంగీకరించకపోతే ఆ భూమిని ఇచ్చిన రైతులకే భూములు అందజేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ముజీబ్ భాష, డిప్యూటీ తాహ సిల్దార్ శ్రీనివాసులు, బిజెపి నాయకులు పోతురాజు మస్తానయ్య, నీటి సంఘం అధ్యక్షులు ఉమామహేశ్వర్, ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ అమీర్, జుల్ఫికర్, స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షులు వేపగుంట సామ్ రాజ్, టిడిపి నాయకులు మౌల, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శౌర్య దివాస్ వేడుకల్లో పాల్గొన్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం ప్రమీల -నగేష్ సభ్యులు....



రామగుండం /జనవరి 2(జనం రిపోర్టర్): హైదరాబాద్ సమతా సైనిక్ దళ్ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా



సౌర దివాస్ వేడుకలు బుధవారం జరుపుకున్నారు. హైదరాబాదు లోని అంబేద్కర్ స్ఫూర్తి భవన్ నుంచి అంబేద్కర్ అమరవీరుల స్థూపం వద్దకు 500ల మంది ర్యాలీగా వెళ్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం ప్రమీల నగేష్ అంబేద్కర్ కి అమరవీరుల స్థూపనికి పూలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు దుర్గం ప్రమీల నగేష్1818 లో జరిగిన సంఘటనను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ ఎస్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులు ముడి మడుగుల సురేష్. జుమ్మిడి అశోక్. చీమల ఆనంద్. చందనగిరి శివప్రసాద్. ఆత్రం హరీష్. ప్రశాంత్.ప్రకాష్ .తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆరు నెలల వేతనాలు చెల్లించాలని వినతి



నందలూరు, జనవరి 2 , జనం రిపోర్టర్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు వాలంటీర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ వాలంటీర్లు డిమాండ్ చేశారు. గురువారం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ క్లర్కు నరసింహులు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని అలాగే పదివేల రూపాయలు జీతం వాలంటీర్లకు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని,ఆరు నెలలు కావస్తున్నా ఇంకా వాలంటీర్లపైన ఎటువంటి జాబ్ చార్ట్ గాని ఏమి ఇవ్వలేదని, ఆరు మాసాలు కావస్తున్నా జీతాలు కూడా చెల్లించలేదని, ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా ఉన్న వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు అన్నింటిని ప్రతి పేదవాడికి చేరే విషయంలో ముందుండి పని చేస్తూ ఉన్నారని అటువంటివారిని ఇంకా విధుల్లోకి తీసుకోకుండా ఆరు నెలలుగా బకాయిలో ఉన్న జీతాలు కూడా ఇవ్వకుండా ఈ ప్రభుత్వం వాలంటీర్లను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తక్షణమే వాలంటీర్లను తిరిగి విధుల్లోకి తీసుకుని 10 వేల రూపాయలు పెంచి ఇస్తామన్న జీతాలను ఇప్పించాలని బకాయి పడ్డ గౌరవ వేతనాన్ని కూడా చెల్లించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు సాయి కృష్ణ ,అజయ్, శ్రీకాంత్,కమల్ భాష , సుబ్రహ్మణ్యం రెడ్డి, సుధీర్ కుమార్, మహిళా వాలంటీర్లు సుబ్బలక్ష్మమ్మ, మాణిక్యమ్మ ,పావని,స్వప్న, రేవతి ,జ్యోతి ,అమ్ములు, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పులుమామిడి గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆరు నెలల లోపు ఆదర్శ పాఠశాలను చేస్తాను..!!

### ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో విద్యాభ్యాసం చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ జనవరి 2 (జనం రిపోర్టర్): నవాబ్ పేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ గదులను చేవెళ్ల శాసనసభ్యులు కాలేయాదయ్య మరియుప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు.మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, డిజిటల్ గదులను మరియు ప్రొజెక్టర్ గదులను ప్రారంభించి, పాఠశాలల్లోని విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు బెల్ట్, టై లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ డిజిటల్ టీవీ ఇచ్చిన శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రొజెక్టర్న పరికరాలు ఇచ్చిన బిమ్వాడ్స్ ఫౌండేషన్కు మరియు టైలు బెల్టు ఇచ్చిన వ్యాలు బబ్స్ సొసైటీ వారికి అభినందనలు తెలిపారు ప్రభుత్వం కల్పించినటువంటి మౌలిక వసతులతో పాటు స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తే పాఠశాలలో బోధన అర్థాంతంగా పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన మంచి అర్హతలు ఉన్న ఉపాధ్యాయులు ఉంటారు. కావున గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలని అన్నారు. మండల ఎంఈఓ అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ మన మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉన్నది కొత్త ఉపాధ్యాయులు వస్తే తప్పకుండా ఈ పాఠశాలకు ఇద్దరి ఉపాధ్యాయులను ఏర్పాటు చేస్తామన్నారు అంతవరకు ఇతర పాఠశాలల నుండి ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. శిక్షణ ఫౌండేషన్ రాష్ట్ర ఇంచార్జ్ కాశీనాథ్ మాట్లాడుతూ మేము వికారాబాద్ జిల్లాలో 12 పాఠశాలలకు ఇచ్చాము ఈ ఫౌండేషన్ ఆరు రాష్ట్రాలలో కొనసాగుతుందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో సొసైటీ వారు సహకారంతో 2019 నుండి కొనసాగిస్తున్నామన్నారు. నటువంటి పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య మాట్లాడుతూవాబుపేట మండల పరిధిలోని ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఎక్కడలేని విద్యార్థులు ఇక్కడ ఎక్కువ ఉన్నందున పాఠశాల లో మాకు సరిపోను మౌలిక వసతులు లేవు కావున స్థానికై ఎమ్మెల్యే కాలే యాదయ్య రెండు తరగతి అదనపు గదులను, మూత్రశాలలు, కాంపౌండ్ వాల్ ను మరియు పాఠశాలకు ఇంకా ఉపాధ్యాయులను కిటాయించాలని అన్నారు. శిక్షణ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కాశీనాథ్, నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మధుసూదన్ రెడ్డి, మండలమార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్ , పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్నైనాజ్ బేగం , రాజు, గ్రామం పంచాయతీ కార్యదర్శి నితిన్, పాఠశాలఉపాధ్యాయులు విజయ, పూలమ్మ, గోపాల్, గ్రామం ఫిల్ అసిస్టెంట్ రామచంద్రయ్య,అంగన్వాడి టీచర్లు, సంపత్ కుమారి, భవాని, రేణుక, సువర్ణ, కాంగ్రెస్ పార్టీ పులిమామిడి గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, దాన నర్సింలు,విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభావిత 33వ డివిజన్ను సందర్శించండని అర్జీ -1 జిఎం లలిత్ కుమార్ ని కోరిన మద్దెల దినేష్....



రామగుండం /జనవరి 2(జనం రిపోర్టర్): గోదావరిఖని ప్రాంతంలోని ఓసిపీ -5 ప్రభావిత ప్రాంతాల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఓపిపి-5 భారీ బ్లాస్టింగ్లను నిర్మూలించాలని, ప్రభావిత ప్రాంతాలలో దూరదృష్టవ శాత్తు ఎవరైనా మృతి చెందితే సింగరేణి ఆధ్వర్యంలోనే ఉచిత దహన సంస్కారాలు చేయాలనీ, అర్జీ -1జిఎం లలిత్ కుమార్ ని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఉపాధ్యక్షులు కొమ్మ చందు యాదవ్, రేణికుంట్ల నరేంద్ర గార్లు గురువారం కలిసి వినతి పత్రం ఇచ్చరాని తెలిపారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు... ఒక వైపు ఓసిపీ -5 భారీ బ్లాస్టింగ్లు వాటితో పాటు విపరీతమైన వాసన రావడంతో స్థానిక ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు భయయపడుతున్నారని తెలిపారన్నారు. ప్రజల ఇండ్లు ఎప్పుడు నెలమట్టం అవుతుందో అనే భయాందోళన చెందుతున్నారని ఇండ్ల గోడలు, రేకులు, పగుళ్ళు ఏర్పడి ఎప్పుడు మీద పడ్తాయో అని జంకుతున్నారని వివరించరన్నారు. సింగరేణి యాజమాన్యం ఓసిపీ -5 ప్రభావిత ప్రాంతాల పై అభివృద్ధి పై నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ముఖ్యంగా 33వ డివిజన్ కు జిఎం లలిత్ కుమార్ గారిని మద్దెల దినేష్ సమస్యల సందర్శనకు ఆహ్వానించమాని తెలిపారు.

## పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణా తరగతులు



పొన్నూరు జనవరి 2. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నేతాజీ నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్ పర్సన్ కె .లాజర్ బాబు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ విధులు, బాధ్యతలు, బాలల హక్కులు పరిరక్షణ, సమావేశములు ,నిర్వహణ ,పాఠశాల అభివృద్ధి ప్రణాళిక ,పాఠశాల సామాజిక తనిఖీ, అభివృద్ధి భాగస్వామ్యం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. శిక్షణ అనంతరం సమగ్ర శిక్ష గుంటూరు వారి భోజన సదుపాయాలు కరదీపికలను




ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జయ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గంగాధర్ చేతుల మీదుగా విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ



గుడిబండ జనవరి 02 జనంరిపోర్టర్: మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ గంగాధర్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది 2025 నూతన విశాలాంధ్ర క్యాలండర్లను గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక నిజాన్ని నిర్భయంగా వాస్తవాల వార్తలు రాస్తూ పేదల కోసం,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందన్నారు.విశాలాంధ్ర దినపత్రికలో అనునిత్యం సమాజానికి,ఉపయగపడే సమాచారం ప్రచురితమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో భార్గవి,ఈసీ లక్ష్మీ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్ లు దాసన్న,తిరుమల గౌడ్,పవిత్ర,శ్రీనివాసులు సతీష్,పంచాయతీ కార్యదర్శి లు ప్రకాష్,పరిపూర్ణ చారి,జూనియర్ అసిస్టెంట్ రఘురాం,కంప్యూటర్ ఆపరేటర్లు మూర్తి,హనుమంతరాయప్ప, విశాలాంధ్ర రిపోర్టర్ కొంకల్లు శివన్న తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.....

రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్...



రామగుండం /జనవరి 2(జనం రిపోర్టర్): అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ సప్తగిరి కాలనీ, ఐ బి కాలనీలలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 6.2 కోట్లతో చేపట్టనున్న సి సి రోడ్డు, కల్వర్ట్ , వరద నీటి కాలువ ల నిర్మాణానికి గురువారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో ఏడాది కాలంలో దాదాపు, రూ 300 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. మరో రూ. 200 కోట్ల విలువైన పనులు టెండర్ దశలో ఉన్నాయని అన్నారు. సుమారు 40 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో, రామగుండం లో పవర్ ప్రాజెక్ట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గత 25 ఏళ్లుగా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రామగుండంను అభివృద్ధి పథంలో నడిపించి, పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సప్తగిరి కాలనీ మరో సారి ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.కాలువలోకి చెత్త చేరకుండా ప్రక్కన పాత్ వే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ ( ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్ కుమార్, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్, ఇ ఇ రామన్, డి ఇ హనుమంత్ నాయక్ , ఎ ఇ లు చంద్ర మౌళి, మీర్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు



పొన్నూరు జనవరి 2. జనవరి రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని భవిత కేంద్రంలో గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. డాక్టర్ జి. ప్రియదర్శిని పాల్గొని చిన్నారులకు ఫిజియోథెరపీని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఫిజియోథెరపీ చేయించడం వలన చిన్నారులకు అంగవైకల్యం దూరం అవుతుందని పేర్కొన్నారు. భవిత కేంద్రం ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఉపాధ్యాయురాలు బి. విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆవు.. మగా కోల్యాగకు జన్మించడంపై తొట్టెల కార్యక్రమం. ఆ రైతుల ప్రేమ అంత ఇంత కాదు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మోమిన్ పెట్ జనవరి 2 (జనం రిపోర్టర్): మోమిన్పేట్ మండల పరిధిలోఎన్కతల గ్రామానికి చెందిన కుమ్మరి అంజయ్య కమలమ్మ (దంపతులు ) రైతుల ఆవు కి ఈ మధ్యనే ఒక మగ ఆవు జన్మనివ్వడం జరిగింది, ఆవు పై ప్రేమతో మానవుడి పుట్టుక తరువాత ఎలా అయితే కార్యక్రమలు చేస్తామో అలాగే వాళ్ళు కూడా ఆవు కి పురుడు పోశారు, నిన్న 21 రోజులు అవుతుండగా తొట్టేలా కార్యక్రమం చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో, విందు భోజనాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది, రక రకాల పాటలతో సందడిగా కార్యక్రమం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, స్థానికులు ఆ దంపతులు ఇట్టి కార్యక్రమం ని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు వాళ్ళని ప్రశంశాలతో కొనియాడారుగ్రామలలో ప్రజలు పాడి పశువులతో చాలా ప్రేమతో ఉంటారానడానికి ఇదొక ఉదాహరణ గా చెప్పవచ్చు

## పలు క్రీడల్లో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ



రాజవొమ్మంగి,జనవరి 1జనం రిపోర్టర్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఇటీవల జెఎన్టీయు కాకినాడలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రియ పిల్లల పండుగలో రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సుమారు 60 మంది విద్యార్థిని,విద్యార్థులు చిత్రలేఖనం,జానపద నృత్యం, స్పెల్లింగ్,మ్యాప్ పాయింటింగ్, కథ చెప్పడం,కథారచన,ఏకపాత్రభినయం,వ్యాసం రాయటం,మట్టి బొమ్మలు చేయుట,కోలాటం,అంతర్జాలంలో అన్వేషణ, క్విజ్, పోటీలలో పాల్గొన్నారు కోలాటంలో రాష్ట్ర స్థాయిలో కన్సులేషన్ లో ద్వితీయ స్థానం గెలుపొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి గోపాలకృష్ణ తెలిపారు ఈ సంధ్భంగా గురువారం పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించి ప్రతిభ కనబర్చి విద్యార్థులకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యా,కళా,రంగంలో పోటీ తత్వం అలవడుతుందన్నారు ఈపోటీలకు తర్ఫీదు ఇచ్చి పోటీలకు తీసుకుని వెళ్లిన ఉపాద్యాయులు మిరియాల కొండబాబు,చింతోజి శివకృష్ణ, వి రాజమ్మ లను,విద్యార్థులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ చీడి వెంకట రమణ, పేరెంట్ కమిటీసభ్యులు ,గ్రామ పెద్దలు, విద్యార్థులతల్లి దండ్రులు,చప్పా సత్యనారాయణ మూర్తి, శివకృష్ణ, ఎం.కొండబాబు,రాజమ్మ,పోసిబాబు,కె సత్యంబాబు, ఎస్ అప్పారావు,విఘ్నేశ్వర రావు, శాంతి ప్రియ, జయలక్ష్మి,ఇ ఏసు కుమారి,ఆర్ వెంకట రమణ జి సూర్యనారాయణ,జి వెంకట రమణ, ప్రసాద్ రెడ్డి, గంగాభవాని,ఎ అప్పారావు,పాల్ బాబు, రేష్మ , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తంటికొండలో ఫ్యామిలీ డాక్టర్ మెడికల్ క్యాంపు



రాజవొమ్మంగి, జనవరి 2 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాటికొండ సచివాలయం వట్టిగెడ్డలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 65 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిబ్బంది మాట్లాడుతూ వ్యాధులు నివారణ చర్యల్లో భాగంగా దోమ తెరలు వాడాలని తెలిపారు చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మణ్,రమాబాయి సన్యాసమ్మ,104డిఇఓ శ్రీనివాస్,పైలెట్ శివ కనకరాజు,ఎఎన్ఎంలు అంగన్వాడీలు,ఆశాలు పాల్గొన్నారు

## పలు ప్రాంతాల్లో పెండింగ్ చలానాల రికవరీ కార్యక్రమం నిర్వహించిన సీఐ వై.వి ఎల్ నాయుడు



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, జనవరి 2 :ఎన్ టీ ఆర్ జిల్లా కమిషనర్ ఎస్ వి రాజశేఖర్ బాబు ఆదేశాల తో డి. ఎస్.పి వారి సూచనలు మేరకు ఆర్ టి వో పూర్ణిమ. సి.ఐ వై. వి. లచ్చు నాయుడు ఆధ్వర్యంలో ఎస్.ఐ అభిమన్యు వారి సిబ్బందితో నందిగామ పట్టణంలోని వై జంక్షన్ వద్ద డ్రోన్ కెమెరాతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలనా రికవరీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలు వాహనాలను తనిఖీ చేసి పెండింగ్ చలానాలను రికవరీ చేయడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో ఆర్. టీ.వో. పూర్ణిమ మాట్లాడుతూ మీ వాహనాలపై ఏమైనా చలానాలు పెండింగ్ ఉన్న యెడల తక్షణమే పెండింగ్ చలానాలను మీ సేవ ద్వారానో ఫోన్ పే ద్వారానో తక్షణమే చెల్లించాలని అట్లు చెల్లించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా జనం పత్రిక ప్రతినిధి లక్ష్మణ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబు పేట్ జనవరి 2 (జనం రిపోర్టర్): నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన వికారాబాద్ జిల్లా జనం పత్రిక రిపోర్టర్ ఎన్ లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీలో గత 20సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ గత ఐదు సంవత్సరాలు వారి కుటుంబ సభ్యులు పద్మ వెంకటరెడ్డి సర్పంచిగా ఎన్నికల్లో గెలుపొందిన మా గొప్ప నేత సామ పద్మ వెంకటరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి గ్రామాన్ని పూర్తిగా ప్రజలకు ఉన్న సమస్యలన్నీ తీర్చి దిద్దిన నాయకుడే సామ వెంకట్ రెడ్డి నాయకులకుకార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన కాంగ్రెస్ పార్టీకి ఛాయా శక్తుల కృషి చేస్తూ మండలంలోని వివిధ గ్రామం ప్రజలకు ఉన్న సమస్యలను తీర్చుకుంటూ పనిచేస్తున్న మహా గొప్ప నేత సామ వెంకట్ రెడ్డి అని ఆయా గ్రామం ప్రజలు వేడుకుంటున్నారు. నూతన సంవత్సర శుభ సందర్భంగా ఆయన కు జన్మదిన శుభాకాంక్షలు అని ఆయా గ్రామం ప్రజలు సామ వెంకట్ రెడ్డికి తెలిపారు.

## బిందు సేద్యం కొరకు డ్రిప్ పరికరాలు పంపిణీ



రాజవొమ్మంగి , జనవరి 2 జనం రిపోర్టర్: అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో గురువారం తెదేపా పార్టీ మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన మరియు స్ప్రింక్లర్ పైపులు ప్రభుత్వం రాయితీతో రైతులకు సబ్సిడీ మీద అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అర్హులైన రైతులు ఎపిఎంఐపి హార్టికల్చర్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జెట్టి మధు శేఖర్,రైతులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రిపాటి పేరు పునరుద్దరణ



శృంగవరపుకోట, జనవరి 2 జనం రిపోర్టర్: శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారి కృషితో, తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రిపాటి బుచ్చి అప్పారావు రిజర్వాయర్‌గా పేరును పునరుద్దరిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వాయర్‌కు గొర్రిపాటి పేరును పునరుద్దరించాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి గత నెలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. విజయనగరం జిల్లా ప్రజల ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ ఈ అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గారు చేసిన కృషి ఫలితంగా పేరు పునరుద్దరణ జరిగింది. తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణానికి విశేష కృషి చేసిన, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు గొర్రిపాటి బుచ్చిఅప్పారావు పేరును ప్రభుత్వం పునరుద్దరించడం పట్ల పలువురు నాయకులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టిడిపి వైపు మాజీ వైసిపి కౌన్సిలర్ చూపు..

### టిడిపి కండువా కప్పుకోనున్న వైసిపి మాజీ కౌన్సిలర్.

### ఈ నెలలోనే వంద మందితో జాయిన్..

### వైసీపీ పై అసంతృప్తితో చేరుతున్నట్లు సమాచారం..



పొన్నూరు జనవరి 2. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని 21వ వార్డు వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్ షేక్. నయుం భాషా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నట్లు సమాచారం.. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ నాయకుడిగా సేవలందించి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.2014 వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ గా 21 వ వార్డు నుంచి గెలుపొంది అప్పటి ప్రభుత్వంలో వైఎస్ఆర్సిపి మున్సిపాలిటీలో ప్రతిపక్షం గా ఉన్న ప్రజలకు అనుగుణంగా తనదైన శైలిలో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను ఏమాత్రం నేరవకుండా చేసి ప్రజల మన్నలను పొందిన షేక్ నయుం భాషా పట్టణ ప్రాంతంలో సుపరిచితుడు. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్సి గెలిపించేందుకు మూడు వార్డుల్లో కృషిచేసిన వైయస్సార్ పార్టీ తీవ్ర ఓటమి తరువాత తెర వెనుకకే పరిమితమయ్యాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ఒక్కొక్కటీ గా అమలు పరుస్తున్న తీరును అతన్ని ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే మాజీ కౌన్సిలర్ షేక్ నయూ%శీ% భాషా తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే పలు దఫాలుగా తెదేపా శ్రేణులు కలిసి పార్టీలో కి రావాలని ఆహ్వానిస్తున్నట్లు తెలిసింది. పొన్నూరు మున్సిపాలిటీలో 31 వార్డుల్లో ముస్లిం మైనార్టీ జనాభా సుమారు 20 వేలు పైచిలుకు ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. వీరిలో సుమారు 15 వేల ఓటర్లు ఉన్నారు. ఇప్పటికే పట్టణంలో పలు వార్డుల్లోని ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీ లో క్రియ శీలకంగా పనిచేస్తున్నారు. 21 వ వార్డు నుండి నయుం తెదేపాకు మద్దతిస్తే పొన్నూరు మున్సిపాలిటీలో



తెలుగుదేశం పార్టీ తిరుగులేని మెజారిటీ సాధిస్తుందని అంచనాలు ఉన్నాయి. మాజీ కౌన్సిలర్ షేక్ నయుం భాషా తెలుగుదేశం పార్టీలో చేరితే 21వ వార్డు తో పాటు 19,20,22, 23 వార్డులలో ప్రభావంతో ఉంటుందని సీనియర్ పార్టీ నేతల అంచనాలు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సుమారు మూడు వార్డులలో నయుం భాషా తెదేపాకు మెజారిటీ నీ ఇవ్వగలడని సుస్పష్టంగా తెలుస్తుంది. ఈ నెలలోనే వైయస్సార్ పార్టీకి రాజీనామా చేసి 100 మందితో తెదేపా తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. ప్రజా సంక్షేమానికి కట్టుబడి తెదేపాలో చేరటం ఖాయమని ఆయన మీడియాతో అన్నారు.

# ఆపరేషన్ స్మైల్ - XI ను విజయవంతం చేద్దాం....

### బాల కార్మిక వ్యవస్థ ను రూపు మాపుదాం....

### -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్...





**రామగుండం /జనవరి 2(జనం రిపోర్టర్):** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ జనవరి ఒకటో తారీకు నుండి 31వ. తారీకు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ -XI ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి, విజయవంతం చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ , వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కమీషనర్ అధ్యక్షత న. గురువారం వివిధ ప్రభుత్వ శాఖ లతో నిర్వహించిన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ఆపరేషన్ స్మైల్ -XI లో పాలుపంచుకొంటున్న ఒక్క అధికారి ముగ్గురు పిల్లలను రెస్క్యూ చేయాలనీ కోరారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని అన్నారు. కానీ క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ, వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పి పోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి ,తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలని అన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి, బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టి లు, వివిధ రకాల పరిశ్రమలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు, క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి, తిరిగి వారిని పాఠశాల కు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ఎ.సి.పి. మల్లారెడ్డి, ఇన్స్పెక్టర్- రమేష్ బాబు, ఎస్.ఐ- రాజేష్, శైలజ, లచ్చన్న, శరణ్య, సి.డబ్ల్యు.సి ఛైర్మెన్-శ్రీధర్, డీ.ఎం - హెచ్.ఓ- అన్నప్రసన్న కుమారి, లేబర్ ఆఫీసర్- హేమలత, సత్యనారాయణ, డి.సి.పి.ఓ- కమలాకర్, ఆనంద్, పి.ఓ- జితేందర్, డి.ఇ.ఓ సెక్టర్ ఆఫీసర్ - సత్యనారాయణమూర్తి - అజీముద్దీన్ దబీర్, సంజీవయ్య, లీగల్ ప్రొబేషనరీ ఆఫీసర్- రజిత, చైల్డ్ లైన్- ఉమాదేవి, రమాదేవి, ప్రవీణ్ కుమార్, సి.డబ్ల్యు.సి మెంబర్-శ్యామ్ సుందర్, సుమలత మరియు సబ్ డివిజనల్ ఇన్చార్జి మరియు టీం సభ్యులు పాల్గొన్నారు.

# 250 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక



రాజవొమ్మంగి, రంపచోడవరం జనవరి 2 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని గురువారం తెలుగుదేశం పార్టీ సంక్షేమం, ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్లు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వారి నాయకత్వం నచ్చి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన అడ్డతీగల మండలం, దాన్యం పాలెం, సోమన్నపాలెం, డి భీమవరం పంచాయతీల ప్రజలు.ఈ సందర్భంగా రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎమ్మెల్యేగా నేను రంపచోడవరం నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు చేస్తున్నందుకుగాను అడ్డతీగల మండలం నుంచి మూడు పంచాయతీల నుంచి 250 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరటం చాలా అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే శిరీష దేవి గారు వైసిపి పార్టీని వీడిన వారికి తెలుగుదేశం పార్టీలోకీ ఆహ్వానం పలుకుతూ ఎంపీటీసీ నడిపల్లి లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ మాకవరపు సత్యనారాయణ, వార్డు మెంబర్లు అన్నిక లక్ష్మి, లోత లింగేశ్వరి, రాయుడు వెంకట కృష్ణ, ఎం బాబురావు,మాగంటి సత్తిబాబు, మాకవరపు సూర్యనారాయణ, ఎం ఎల్లారావు, చెక్కరామయ్యమ్మ, మాకవరపు అఖిల, తోకల నాగేశ్వరరావు, కె శ్యామలరావు,చల్లా సాంబశివరావు, దాగర లక్ష్మి కాంతం, వాసిరెడ్డి చంద్రావతి కే దుర్గ, వీరకోట నారాయణమ్మ, బచ్చుల సరస్వతి ఇలా 250 కుటుంబాల వారికి తెలుగుదేశం పార్టీ కండువా వేసి జాయిన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మేము ఈ ఆరు నెలల సమయంలోనే ఎప్పటినుంచో రోడ్డు సదుపాయం సక్రమంగా లేని అడ్డతీగల మంచి డి భీమవరం మీదుగా రాజవొమ్మంగి కి వెళ్లే రహదారికి తారు రోడ్డును మంజూరు చేయించడంతో ఇలా చాలా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడం చూసి అడ్డతీగల మండల ఈ పై మూడు పంచాయతీల ప్రజలు పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేగా నేను మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, తోడుగా ఉంటూ కష్టాల్లో కూడా నావంతు సహాయంగా ఉంటానని అన్నారు. గత వైసిపి పార్టీ లాగా అరాచకాలకు, అన్యాలకు తావు లేకుండా పరిపాలన చేస్తానని అన్నారు. ఇంకా ఎవరైనా పార్టీలో జాయిన్ అయ్యే ఉద్దేశం ఉంటే రావాలనీ అన్నారు.

అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఎమ్మెల్సీ అనంత బాబు మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు బాధపెట్టినట్టు మేము మా పాలనలో ఎవరికీ ఇబ్బంది పెట్టమని వారిలాగా హత్య రాజకీయాలు చేయమని అన్నారు.ఈ మధ్య ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ డమ్మీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మీడియా ముందుకు వచ్చి పార్టీ ఓటమిని చూసినవారు షమతిస్థిమితం కోల్పోయి కల్లబొల్లు కబుర్లు చెబుతూ మీడియాలో మాపై అబద్ధపు ప్రచారాలు చేయడం చూసి ప్రజలు చూసి నవ్వుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ తక్కువ కాలంలోనే ఎమ్మెల్యేగా శిరీష దేవి చేస్తున్న మంచి పనులకు ప్రజలందరూ మద్దతు పలుకుతూ ఈరోజు ఇంతమంది మా పార్టీలో జాయిన్ అవ్వడం మా మంచి పనులకు, మా పార్టీ విధానానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బీర బాలయోగి, రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, సలాది బాపురాజు, మాజీ సర్పంచ్ వై నిరంజనీ దేవి, కంభం కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా దుకాణాలకు 'క్విక్' ముప్పు




ఆన్ లైన్ షాపింగ్, ఈ - కామర్స్ పోర్టల్స్ రాకతో వస్తువుల కొనుగోలు సులభతరమైంది. నగరాలు, పట్టణాల్లో ఇలా ఆర్డర్ పెడితే, అలా సరుకులు ఇంటి ముందు దర్శనమిస్తున్నాయి. డిజిటల్ చెల్లింపులు వేగం పుంజుకోవడంతో ఆన్ లైన్ షాపింగ్ కూడా అదే స్థాయిలో పెరిగిపోతుంది. వినియోగదారుడు షాపుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండాపోతుంది. కావల్సిన నిత్యావసరాలు, కోరుకున్న బ్రాండ్ వస్తువులు చౌక ధరల్లో నిమిషాల వ్యవధిలోనే ఇంటికి చేరకుంటున్నాయి. కాలు కదపకుండానే సరుకులు ఇంటికి చేరుకోవడంతో ఆన్ లైన్ షాపింగ్ పట్ల అత్యధికులైన పట్టణవాసుల మొగ్గు చూపుతున్నారు. గడపదాటకుండానే సరుకులు కొనే వ్యవస్థలు అందుబాటులోకి కావడంతో నగరాలు, పట్టణాల్లోని కిరాణా దుకాణాలు వెలవెల పోయే పరిస్థితి నెలకొంది. బిజినెస్ టూ బిజినెస్ సంస్థ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న కిరాణా దుకాణాలు, బడ్డీ కోట్లు సుమారు 6.65 మిలియన్ల వరకు ఉంటాయి. తెలంగాణలో 35 లక్షల వరకు ఉండవచ్చని అంచనావేశారు. మారు మూల గ్రామాల్లో ప్రతి వంద కుటుంబాలకు ఒకటి చొప్పున బడ్డీ కొట్టు, చిన్న పాటి కిరాణా దుకాణం ఉందని ఆ సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. ఈ దుకాణాలు గ్రామీణుల నిత్యావసరాలు తీర్చడంతో పాటుకు పలువురికి స్థానికంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయి. ఈ దుకాణాలు అన్ని గ్రామాల్లో ఉండటం, పట్టణాలకు దూరంగా, రవాణా సౌకర్యం పెద్దగా లేని ప్రాంతాల్లో ఏర్పాటు కావడంతో అన్ని రకాల బ్రాండ్లు ఈ దొరకడం కష్టం. అందుబాటులో ఉన్న సరుకులతోనే గ్రామీణ వినియోగదారులు సర్దుకుపోవలసి ఉంటుంది. ఇటీవలి కాలంలో క్విక్ కామర్స్ సేవల నుండి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కిరాణ దుకాణాలు తీవ్రమైన పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. ఇప్పటికే అనేక మంది దుకాణాలను మూసివేయడంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న అత్యధికులు ఉపాధి కోల్పోతున్నారు. మరిన్ని దుకాణాలు మూసివేసేందుకు సిద్ధమవుతున్నారు.

క్విక్ కామర్స్ సేవల నుండి పోటీని ఎదుర్కొలేక పోతున్నామని దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వియోగదారుల అవసరాలు తీర్చలేక, క్విక్ కామర్స్ సంస్థల స్థాయిలో రాయితీలు ఇవ్వలేక పోతున్నామంటున్నారు. దేశ వ్యాప్తంగా 94 శాతం మంది గ్రామీణ ప్రజలు తమ నిత్యావసరాల కోసం కిరాణా దుకాణాలపై ఆధారపడి జీవిస్తున్నారు. గత కొంత కాలంగా క్విక్ కామర్స్ పోర్టల్స్ అందరికీ అందుబాటులోకి రావడం, ఆన్ లైన్ షాపింగ్ వ్యవస్థలు గ్రామాలకు విస్తరించడం, సూపర్ మార్టులు ఏర్పాటు చేయడం, సరకులన్నింటిపైన ఎక్కువ మొత్తంలో రాయితీలు ఇవ్వడం, అనేక బ్రాండ్లను, కావలసిన వస్తువులన్నింటిని ఒకే చోటు అందుబాటులో ఉంచడం, ఆన్ లైన్ షాపింగ్ సౌకర్యం కల్పించి సరుకులను ఇంటికి ఉచితంగా చేర్చడం లాంటి ఈ కామర్స్ సంస్థల వ్యాపార వ్యూహాలను కిరాణ దుకాణదారులు తట్టుకోలేక పోతున్నారు. ఇటీవలి కాలంలో కిరాణా దుకాణాల ట్రెండ్ తగ్గింది. కిరాణా దుకాణాలకు పోటీగా సూపర్ మార్టులు ఏర్పాటవుతున్నాయి. ఈ సూపర్ మార్టుల్లో షాపింగ్ చేయడం చాలా సులభం అని వినియోగదారులు భావిస్తున్నారు. సూపర్ మార్టులు బిజినెస్ టూ కన్స్యూమర్ మోడల్ ను అనుసరించడం లాంటి వ్యూహాలతో ముందుకు రావడంతో గ్రామీణ వినియోగదారులకు కిరాణా దుకాణాలకు దూరమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కిరాణా దుకాణాల కోసం ప్రత్యేక టెక్నాలజీ వ్యవస్థలను అందుబాటులోకి తేవలసి ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కిరాణా దుకాణాల పాత్రను కనుమరుగు చేసే యత్నాలను అడ్డుకొనవలసి ఉందంటున్నారు. క్విక్ కామర్స్ సేవల నుండి కిరాణా దుకాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందంటున్నారు. గ్రామీణులకు కిరాణా దుకాణాల ద్వారా మెరుగైన సేవలను అందించడంతో పాటుగా స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేదిగా ప్రభుత్వం చర్యలకు పూనుకోవాలని కోరుతున్నారు. భారతదేశం అనేక జీవనమార్గాలకు, అనేక రకలైన వాణిజ్య ప్రక్రియలకు పుట్టినిల్లు. ఈ దేశంలో చిన్న, మధ్యతరగతి రిటైలర్ల మనుగడ గ్రామీణ, నగర వాణిజ్యల మధ్యన అత్యంత కీలకమైనది. స్థానిక వ్యాపారాలు సాగని పక్షంలో ఉపాధి అవకాశాలు కోల్పోయి గ్రామీణ పేదరికం పెరిగే ప్రమాదం ఉంది. ప్రాంతీయ ఉత్పత్తులపై కార్పొరేట్ రిటైలర్ల ఆధిపత్యం పెరిగి, స్వదేశీ సొగసులను కోల్పోవడానికి దారితీస్తోంది. తక్కువ ధరల వ్యూహంతో వినియోగదారులను ఆకర్షించే కార్పొరేట్ సంస్థలు, కొంత కాలానికే గరిష్ట ధరలను పెంచుతూ మోసానికి పాల్పడే ప్రమాదం పొంచి ఉంటుంది. అన్ని వ్యవస్థలను సమతుల్యం చేస్తునే గ్రామీణ కిరాణా దుకాణాలను కాపాడటం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ధిష్టమైన కార్యాచరణకు పూనుకొనవలసి ఉంటుంది.

## మనుబాకర్, గుకేష్ సహా నలుగురికి ఖేల్ రత్న




న్యూఢిల్లీ : రెండు ఒలింపిక్ పతకాల విజేత మనుబాకర్, ప్రపంచ చెస్ చాంపియన్ డి.గుకేష్ సహా మరో నలుగురికి కేంద్ర ప్రభుత్వం ఖేల్ రత్న అవార్డులను ప్రకటించింది. పురుషుల హాకీలో హర్మన్ ప్రీత్ సింగ్, పారాఒలింపిక్ గోల్డ్‌మెడల్ విజేత ప్రవీణ్ కుమార్‌లకు అవార్డులను ప్రకటించినట్లు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. వీరితో పాటు 17 మంది పారా అథ్లెట్లు సహా 32 మంది అథ్లెట్లను అర్జున అవార్డు కోసం ఎంపిక చేసినట్లు వెల్లడించింది. విజేతలకు జనవరి 17న ఉదయం 11.00 గంటలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపింది.ం

## విచారణను వేగవంతం చేయాలని ఆదేశించిన బాంబే హైకోర్టు



ముంబయి : ప్రముఖ హేతువాది, రచయిత, సిపిఐ నేత గోవింద్ పన్సారే హత్యకేసులో త్వరితగతిన విచారణ జరపాలని బాంబే హైకోర్టు గురువారం ఆదేశించింది. ఈ హత్యకేసులో ప్రధాన నిందితుడు వీరేంద్ర తవాడే దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ అజరు ఎస్. గడ్కరీ, జస్టిస్ కమల్ ఖాటాలతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఈ కేసులో దర్యాప్తు చేయాల్సిన అంశం పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను గుర్తించడం మాత్రమేనని పేర్కొంది. విచారణపై ఈ కోర్టు పర్యవేక్షణ అవసరం లేదని, అయితే పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, విచారణను వేగవంతం చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశిస్తామని డివిజన్ బెంచ్ తెలిపింది. గోవింద్ పన్సారేను 2015, ఫిబ్రవరి 20న మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఆయన నివాసం సమీపంలో హిందూ సంఘాలు కాల్చి చంపిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ మందగించడంతో ఆయన కుమార్తె స్మితా పన్సారే బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

## ట్రంప్ హెూటల్ భవనం ఎదుట పేలుడు.. ఒకరు మృతి




లాస్ ఏంజెల్స్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కి చెందిన అంతర్జాతీయ హెూటల్ భవనం ఎదుట బుధవారం పేలుడు జరిగింది. టెల్సా సైబర్‌ట్రక్ కారులో అమర్చిన పేలుడు పదార్థం పేలిందని, ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించగా, ఏడుగురికి స్వల్ప గాయాలైనట్లు లాస్ వెగాస్ షెరిఫ్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని అన్నారు. హెూటల్ భవనం ఎదుట ఎలక్ట్రిక్ కారులో మంటలు వస్తున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. పేలుడు ఘటనపై అధ్యక్షుడు బైడెన్ స్పందించినట్లు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో తెలిపింది. అవసరమైన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించింది. న్యూఆర్లీన్స్‌లోని కెనాల్, బోర్బన్ వీధిలో న్యూ ఇయర్ వేడుకలపై దుండగుడు కారుతో తొక్కించిన ఘటన మరువక ముందే ఈ ఘటన జరిగింది. కారుతో వీలైనంత మందిని తొక్కించడంతో పాటు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.ం

## సంధ్య థియేటర్ ఘటన
## నిర్మాతల అరెస్టుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించిన కేసులో నిర్మాతలను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పుష్ప-2 సినిమా నిర్మాతలైన యలమంచిలి రవిశంకర్, యెర్నేని నవీన్‌లను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది. అయితే వారు ాదర్యాప్తుకు సహకరించాలని జస్టిస్ కె.సుజన తీర్పునిచ్చారు. పుష్ప-2 సినిమా ప్రదర్శన సమయంలో సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ రవిశంకర్, నవీన్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో అరెస్టయిన థియేటర్ మేనేజర్ అడ్ల శరత్‌చంద్రనాయుడు, అల్లు అర్జున్ వ్యక్తిగత సిబ్బంది చెరుకు రమేశ్, శ్రీరాములు రాజు బెయిలు మంజూరు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణను న్యాయమూర్తి ఈ నెల 6వ తేదీకి వాయిదా వేశారు.ం

## అణు స్థావరాల వివరాలు మార్పిడి చేసుకున్న భారత్- పాక్



న్యూఢిల్లీ : భారత్, పాకిస్తాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒక దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. "దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్తాన తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కాశ్మీర్ సమస్యతో పాటు ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి" విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 1988 డిసెంబర్ 31న అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. ఒప్పందం ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

## అమెరికాను వణికిస్తున్న వరుస కాల్పులు




న్యూయార్క్ : వరుస కాల్పుల ఘటనలతో అమెరికా వణుకుతోంది. న్యూఆర్లీన్స్ కాల్పులు, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ భవనం ఎదుట పేలుళ్ల ఘటనలు మరువక ముందే మరో కాల్పులు ఘటన చోటుచేసుకుంది. న్యూయార్క్‌లోని ఓ నైట్‌క్లబ్‌లో కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మందికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి వుంది.

# మణిపూర్ చల్లారుతుందా



ఇరవై నెలల నుంచి మహెూగ్రంగా మండుతున్న మణిపూర్‌లో తొలిసారి ఒక చల్లని సాంత్వన వాక్యం వినబడింది. రాష్ట్రంలో ఇంతవరకూ జరిగిన హింసాకాండకు క్షమాపణ కోరుతున్నానని నూతన సంవత్సర ఆగమనవేళ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ ప్రకటించారు. అనుకోనిది చోటు చేసుకున్నప్పుడు క్షమాపణ కోరటంవల్ల వెంటనే అంతా చక్కబడుతుందని అనుకోనవసరం లేదు. కానీ నేరగాళ్లపై చర్య తీసుకుంటారన్న విశ్వాసం కలిగినప్పుడు బాధిత పక్షంలో ప్రతీకార వాంఛ సన్నగిల్లుతుంది. వారిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకునేవారి ఆటలు సాగవు. కానీ ఇన్నాళ్లుగా మణిపూర్‌లో జరిగింది వేరు. 2023 మే నెలలో ఘర్షణలు రాజుకున్నప్పుడు బీరేన్ సింగ్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. రెండు ప్రధాన తెగలు మెయితీ-కుకీలు ఘర్షణ పడుతున్నారన్న సంగతిని గుర్తించటానికే నిరాకరించారు. 'ఇదంతా కుకీ ఉగ్రవాదులకూ, భద్రతా దళాలకూ సాగు తున్న ఘర్షణ' అంటూ భాష్యం చెప్పారు. మెయితీకి చెందిన నేతగా కుకీల తీరుపై ఎలాంటి అభి ప్రాయాలైనా, అభ్యంతరాలైనా ఆయనకు ఉండొచ్చు. కానీ సీఎం హెూదాలో అలా మాట్లాడరాదన్న సంగతిని బీరేన్ గ్రహించలేకపోయారు. ఆ వెంటనే రక్షణ దళాల చీఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ ముఖ్యమంత్రి ప్రకటనను తోసిపుచ్చారు. అవి స్పష్టంగా తెగల ఘర్షణలేనని చెప్పారు. మణిపూర్ హింసకు ఇంతవరకూ 260 మంది బలి కాగా, 60,000 మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. రెండు రోజుల క్రితం కేంద్ర హెూంశాఖ విడుదల చేసిన నివేదిక గమనిస్తే మణిపూర్ ఎంత అధ్వాన్నంగా ఉన్నదో తెలుస్తుంది. అక్కడ మెయితీ, కుకీ, జోమీ తెగల పరస్పర ఘర్షణలవల్ల హింసాకాండ రాజుకుందనీ, మిలిటెంట్ల ప్రాబల్యం పెరిగిందనీ నివేదిక సారాంశం. మొత్తంగా ఈశాన్య ప్రాంతంలో అశాంతికి 77 శాతం మణిపూర్ పరిణామాలే కారణమని తెలిపింది. మెయితీ తెగను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ మణిపూర్ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ సమస్యకు మూల కారణం. 2023 మే 3న ఆ తీర్పును వ్యతిరేకిస్తూ మణిపూర్‌లోని ఆల్ ట్రైబల్స్ స్టూడెంట్స్ యూని యన్ నిర్వహించిన ర్యాలీపై మెయితీల దాడి, దానికి ప్రతిగా కుకీలు రెచ్చిపోవటం పరిస్థితిని దిగజార్చింది. చివరకు మహిళలపై గుంపులు దాడిచేసి వారిని వివస్త్రలను చేయటం, నగ్నంగా ఊరే గించి అత్యాచారాలకు తెగబడటం యధేచ్ఛగా సాగాయి. ఇక గృహదహనాలు, ఇతర ఆస్తుల ధ్వంసం వంటివి సరేసరి. పోలీస్ స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి వేలాది తుపాకులు, రాకెట్ లాంచర్లు, లక్షల తూటాలు అపహరించారు. వేలాదిమంది కొంపా గోడూ వదిలి చెట్టుకొకరు పుట్టకొకరయ్యారు. ఆఖరికి ఇవి మత ఘర్షణలుగా కూడా పరిణమించాయి. వాస్తవానికి ఒక తెగవారంతా ఒకే మతంవారని చెప్పటానికి వీల్లేదు. అయితే కుకీల్లో అత్య ధికులు క్రైస్తవులుకాగా, హిందువులు కూడా ఉంటారు. మెయితీల్లో కూడా క్రైస్తవ మతాన్ని అనుస రించేవారున్నా వారి సంఖ్య తక్కువ. అత్యధికులు హిందువులు. ఈ పరస్పర వైషమ్యాల పర్యవ సానంగా చర్చిలను ధ్వంసం చేసిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. నూతన సంవత్సర వేళ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ సమర్పించిన వినతిపత్రంలో 2023 నుంచి ఇంత వరకూ మణిపూర్‌లో 360 చర్చిలను ధ్వంసం చేశారని 400 మంది సీనియర్ క్రిస్టియన్ నాయకులు తెలియజేశారు. క్రైస్తవులపై దాడులు జరిగిన ఉదంతాలు 720 ఉన్నాయని వారంటున్నారు. ఘర్షణలు అడపా దడపా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అపహరించిన ఆయుధాలు అప్ప గించమని పోలీసులు చేసిన వినతి పెద్దగా పనిచేయలేదు. ఇప్పటికీ మెయితీ, కుకీ తెగలవద్ద కుప్ప లుగా ఆయుధాలున్నాయి. ఇందులో అపహరించిన వాటితోపాటు పొరుగునున్న మయన్మార్‌నుంచి వచ్చిపడుతున్న ఆయుధాలున్నాయని పోలీసులు చెబుతున్నారు. మణిపూర్‌తో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు ఎంతో వైవిధ్యభరితమైనవి. అక్కడ 400కు పైగా తెగలున్నాయి. భిన్న సంస్కృతులు, విశ్వాసాలకు చెందిన వీరంతా కొన్ని మినహాయింపులతో శతాబ్దాలుగా కలిసిమెలిసి ఉంటున్నారు. అయితే పరిమిత వనరులను ఇంతమందితో పంచుకోవాల్సి రావటంవల్ల అందరిలోనూ భయాందోళనలున్నాయి. ఇది సాయుధ బృందాలకు ఊపిరిపోస్తోంది. తమకు స్వయం పాలిత ప్రాంతాలు కావాలన్న డిమాండ్ బయల్దేరుతోంది. ఈ నేపథ్యంలో అక్కడ ఎంతో జాగ్రత్తగా అడుగు లేయాల్సి వుండగా ఇన్నాళ్లూ మణిపూర్ నిర్లక్ష్యానికి గురైంది. ఇప్పుడు బీరేన్ సింగ్ ప్రకటన తర్వాతైనా వాస్తవాల ఆధారంగా నిర్దిష్ట చర్యలు ప్రారంభం కావాలి. సమస్య బయల్దేరినప్పుడు కిందిస్థాయిలో తగిన చర్యలు తీసుకోవటంలో విఫలమైనప్పుడే అవి పెరిగి పెద్దవై పరిష్కారానికి అసాధ్యంగా పరిణమిస్తాయని అమెరికా మాజీ రక్షణమంత్రి రాబర్ట్ గేట్స్ ఒక సందర్భంలో అంటారు. మొన్న జూన్‌లో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సమస్య ఉగ్రరూపం దాల్చిందని చెప్పిన సంగతి మరిచిపోరాదు. బాధిత పక్షాలకు భరోసా కల్పించే విధంగా అడుగులేస్తే, ఉపాధి కల్పనకు నడుం బిగిస్తే క్రమేపీ అంతా సర్దుకుంటుంది. ఏ తెగ హక్కులకూ భంగం కలగనీయబోమని, మారణకాండ కారకులను కఠినంగా శిక్షిస్తామని సంకేతాలు పంపితే ఉద్రిక్తతల ఉపశమనానికి ఆ వాగ్దానాలు తోడ్పడతాయి. రాజకీయ పక్షాలు సైతం ఈ సమయంలో బాధ్యతాయుతంగా మెలగాలి.

# ఆశలతో అడుగేద్దాం




వెలుగుపూలై పూయాలి' అని కవి పిలుపిచ్చినట్టు గత స్మృతులను నెమరేస్తూనే కొత్త ఆశలకు ఊపిరి పోసుకోవాలి. అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకోవాలి. జ్ఞాపకాల్లో ఉండే ప్రయోజనం అదే మరి. ఈ ఉదయం ఒక్కసారి వెనక్కి చూసి ముందుకు పురోగమించాలి. కొత్త వత్సరాన్ని ఉత్సాహంగా పరిగెత్తించాలి.దరాజకీయంగా చూస్తే గత పదేండ్ల నుండి దేశంలో తమకు తిరుగులేదని, తాము చేసిందే శాసనమని విర్ర వీగే మతతత్వ, నిరంకుశ శక్తులకు 2024 ఎన్నికల్లో ప్రజలు కీలెరిగి వాత పెట్టారు. గతేడాది మనకందించిన ఓ స్ఫూర్తిదాయకమైన తీర్పుగా దీన్ని చెప్పుకోవచ్చు. అయితే ఎన్ని వాతలు పెట్టినా కాషాయ దళం మాత్రం ప్రజలను విచ్ఛిన్నం చేసే విధానాల నుండి వెనక్కు తగ్గకపోవడం గమనిం చాల్సిన విషయం. ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగించే జమిలి ఎన్నికల అజెండాను పదే పదే ముందుకు తెస్తూనే ఉన్నారు. ఏదో ఒక రూపంలో దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. న్యాయవ్యవస్థలోనూ మార్పులు తెచ్చారు. కార్మికుల గొంతు కోసేందుకు నాలుగు నల్ల చట్టాలు తెచ్చిపెట్టారు. ఇలా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానిస్తున్నారు. ప్రజలు గతేడాది ఎంత అప్రమత్తంగా ఉన్నా చాపకింద నీరులా బీజేపీ ప్రభుత్వం తన విధానాలను అమలు చేస్తూనే ఉంది. ఇలా మతోన్మాద ప్రమాదం వెన్నంటే ఉంటూ ప్రజలపై దాడి కొనసాగి స్తోంది. దేశ ఆర్థిక పరిస్థితులూ దిగజారిపోతున్నాయి. ఒకవైపు రూపాయి విలువ పాతాళానికి పడిపోతున్నది. మరోవైపు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. గత కాలపు పీడననొకమారు పరామర్శిస్తే.. మహిళలు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలపై దాడులు విపరీతమైన పెరిగిపోయాయి. కోల్‌కతా మహిళా డాక్టర్ ఉదంతం దీనికి ఓ ఉదాహరణైతే.. గురువు చేత విద్యార్థి కాళ్లు పట్టించిన దారుణ ఘటన మన పాలకుల మతోన్మాద విధానాలకు పరాకాష్టగా చెప్పుకోవచ్చు. మణి పూర్ మంటలు ఇంకా చల్లారలేదు. అక్కడి సమస్య రావణకాష్టంలా రగులుతూనే ఉంది. నిజానికి మన పాలకులకు కావల్సింది కూడా ఇదే. కాశ్మీర్‌లో ఉగ్రదాడులూ ఆగలేదు. ఒక్క మన దేశమే కాదు ప్రపంచం యావత్తు అభద్రతలోనే ఉంది. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం కొనసాగుతుంటే పాలస్తీనా, ఉక్రెయిన్ వంటి దేశాల్లో ఏండ్ల తరబడి సాగుతున్న యుద్ధాలు అక్కడి ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ యుద్ధాల్లో బలైపోతుంది సామాన్య, సాధారణ, బలహీన ప్రజలే. అందునా పిల్లలు, మహిళలే. పాలుతాగే పసిపిల్లల శవాలు మన కండ్ల ముందు నిత్యం కదలాడుతూనే ఉన్నాయి. ఈ అంతర్జాతీయ యుద్ధాలకు సామ్రాజ్య వాదాలు కారణమైతే మన దేశంలో జరుగుతున్న ఆరాచకాలకు, విధ్వంసాలకు కారకులు ఫాసిస్టు శక్తులుగా ఉన్న మతోన్మాదులనేది జగమెరిగిన సత్యం. ఇటువంటి పరిస్థితుల్లో సీపీఐ(ఎం)కు ప్రతిభా వంతంగా నేతృత్వం వహించిన ఏచూరి మరణం దేశ మతో న్మాద వ్యతిరేక ఉద్యమాలకు తీరని నష్టం. ఇటీవల మనల్ని వదిలి వెళ్లిపోయిన లౌకికవాది, మాజీ ప్రధాని మన్మో హన్ మరణం మరో దెబ్బ. అలాగే మన దేశ కళను విశ్వవ్యాపితం చేసిన జాకీర్ హుస్సేన్ మరణం, సినీ ప్రపంచంలో ఓ ప్రత్యామ్నాయానికి మార్గం వేసిన శ్యాంబెనగన్‌లను కోల్పోవడం గతం మిగిల్చిన చేదు జ్ఞాపకాలు. వీరి మరణం దేశ అభ్యుదయ ఉద్యమాలకు, రాజకీయ, కళా రంగాలకు తీరని లోటు. గత అనుభవాలను పరిశీలిస్తే.. ప్రజలు ఎక్కడైతే చైతన్యయుతంగా పోరాటం చేస్తున్నారో అక్కడ పాలకులు వెనకడుగు వేస్తున్నారనేది కూడా గతేడాది నుండి మనం నేర్చుకున్న పాఠం. అక్కడక్కడ తమ పోరాటాలతో ప్రజలు పాలకుల మెడలు వంచుతున్నారనే నిజాన్ని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి. ఈ పాఠాన్ని మనం 2024 నుండి నేర్చుకోవల్సిన అవసరం ఉంది. రాబోయే కాలంలోనూ పాలకుల విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాలే మార్గమని ఈ అనుభవాలే చెబుతున్నాయి. కనుక గతేడాది ఘటనలు, ప్రభుత్వ విధానాల నుంచి గుణపాఠాలు తీసుకొని, వచ్చే ఏడాదికి మరింత చైతన్యవంతమై పోరాడాల్సిన అవసరం ఉన్నది. ఇదే సందర్భంలో లౌకికశక్తులు మరింత బలపడాల్సిన అవసరమూ కనిపిస్తున్నది. 2025లో మరింత సంఘటితమై ప్రజలు పోరాడకపోతే మరిన్ని దాడులు జరిగే ప్రమాదముంది. ఐక్య పోరాటాలే నేడు ప్రజల ముందున్న కర్తవ్యం.

# ధర్నాచౌక్‌ని అడిగి చూడండి



కాలగర్భంలో మరో ఏడాది గడిచి రెండ్రోజులైంది. నూతన ఆశలు, ఆకాంక్షలతో కొంగొత్త ఏడాది మన జీవితాల్లోకి వచ్చి చేరింది. ఇలా సంవత్సరాలు వస్తున్నాయి.. పోతున్నాయి. ఈ క్రమంలో మన జీవితాల్లో ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలోని లక్షలాది మంది పేదలు, శ్రామికులు, కర్షకుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయా? అనే అంశాన్ని లోతుగా పరిశీలించాలి. పరిష్కార మార్గాలూ వెతకాలి. ఏదైనా ఒకపని చేసినప్పుడు అది మంచిదా? చెడ్డదా? అనే తూకం వేయాల్సి వచ్చినప్పుడు అది ఎక్కువమందికి ప్రయోజనం చేకూర్చితేనే మంచిదని చెబు తుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తయిన క్రమంలో అలా చూస్తే గనుక కచ్చితంగా ప్రభుత్వం తన విద్యుక్త ధర్మాన్ని పాటించలేదని చెప్పక తప్పదు. హైదరాబాద్ ఇందిరాపార్కులోని ధర్నాచౌక్‌ను ఒక్కసారి అడిగి చూస్తే ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. ఆశా వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం తాజాగా అక్కడ పిడికెళ్లెత్తారు. రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఇతర హామీలపై ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాల పట్ల కాంగ్రెస్ ఇప్పుడు కిమ్మనకపోవటం ఆ పార్టీ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. తెలంగాణలో కోటిమంది దాకా ఉన్న కార్మికుల కనీస వేతనాలపై గత సర్కార్ నోరు మెదపక పోవటం దాని బాధ్యతా రాహిత్యానికి పరాకాష్ట. అయితే.. అదే అలసత్వం ఇప్పుడూ కొనసాగటం కాంగ్రెస్ కార్మిక వ్యతిరేక విధా నాలకు ప్రబల సాక్ష్యం. మరోవైపు నూతన రేట్ల ఒప్పందాలను అమలు చేయకుండా సివిల్ సప్లయిస్, జీసీసీ కార్మి కులను సమ్మెలోకి నెట్టటాన్ని తప్పు బట్టకుండా ఉండలేం. వేతనాల పెంపు, బకాయి వేతనాల విడుదల, పర్మినెంట్ కోసం రాష్ట్రంలోని పంచాయతీ సిబ్బందికి సర్కారుకు మధ్య 'పంచాయితీ' కొనసాగుతోంది. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, సిబ్బంది 'మా సమస్యలను పరిష్కరించండి మహాప్రభో' అంటూ ప్రభుత్వ పెద్దలకు మొర పెట్టు కుంటున్నా ఫలితం శూన్యం.ఇలా చెప్పుకుంటూపోతే కార్మికులు, కష్టజీవుల సమస్యలు రాష్ట్రంలో ఎన్నో..ఎన్నెన్నో. గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు, దాని తప్పులకు సంబంధించి శ్వేతపత్రాల మీద పత్రాలు విడుదల చేసిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వాటి పేరిట ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా నాన బెడుతోందనే విమర్శలు ఇప్పటికే వెల్లువెత్తుతున్నాయి.'బీఆర్ఎస్ చేసిన అప్పుల గురించి ఎన్నికల సమయంలో, హామీలిచ్చే ముందు తెలి యదా?' అనే వ్యంగ్యాస్త్రాలనూ ప్రభుత్వం తట్టుకోవాల్సిన పరిస్థితి. ముఖ్యంగా రైతులను ఆదుకునే రైతు భరోసా, మహిళలు, వ్యవసాయ కార్మికులకు చేయూతనిచ్చే ఆర్థిక సాయాలు, అవ్వాతాతలు ఆత్మగౌరవంతో బతికేలా చేసే పింఛన్ల పెంపు తదితరాంశాల్లో సర్కారు మొద్దునిద్రను వీడి సత్వరమే చర్యలు గైకొనాలి. ఇటీవల కన్నుమూసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తీసుకొచ్చిన, ఆయన తన గత యజమాని ప్రపంచ బ్యాంకు నుంచి మోసుకొచ్చిన ఎల్‌పీజీ విధానాల గురించి దేశవ్యాప్తంగా చర్చ కొనసాగుతున్న తరుణంలో వాటికి పురుడుపోసిన కాంగ్రెస్సే రాష్ట్రంలో అధికారంలో ఉంది.పైన చెప్పుకున్న అనేకానేక సమస్యలకు, వాటిని పరిష్కరిం చకపోవటానికి ఎల్‌పీజీ విధానాలే కారణమని ఆర్థికవేత్తలు, నిపుణలు నొక్కి చెబుతున్నారు. అనేక దేశాల అనుభవం కూడా అదే. కాంగ్రెస్ తీసుకొచ్చిన ఆ విధానాలను మరింత దుందుడుకుగా అమలు చేస్తున్న కేంద్రంలోని బీజేపీ, దానికి మతంరంగు అద్దింది. ఈ పదకొండేండ్ల ఏలుబడిలో 'కార్పొరేట్, కమ్యూనల్' గొలుసు బలపడి, మరింత ధృడ పడింది. అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తయింది. ఆర్టికల్ 370 రద్దు సంప్రాప్తించింది. కామన్ సివిల్ కోడ్ దిశగా అడుగులు పడుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో, తాజాగా రాజస్థాన్‌లోని మసీదులు, దర్గాలపై మతోన్మాదుల కన్ను పడింది. ఇలాంటి తరుణంలో కార్మికవర్గ శ్రేయస్సు, రైతురాజ్యం, పేదల బతుకుల్లో వెలుగుల్లాంటి డైలాగులకు అర్థమే లేదు, అసలు స్థానమే లేదు. కానీ తమది ప్రజా పాలనంటూ చెప్పుకుంటున్న రేవంత్ సర్కారు తనకున్న పరిధులు, పరిమితుల మేరకైనా ప్రజల బాగుకోసం పనిచేయాలి. ఆర్థిక విధానాలను ఇప్పటికిప్పుడు మార్చలేకపోయినా తనకున్న వెసులు బాట్ల ఆధారంగా పాత చట్టాలు, జీవోలనైనా అమలు చేయగలిగే సామర్థ్యాలను సంతరించుకోవాలి. లేబర్ కోడ్‌లు తదితరాం శాలపై కేంద్ర వైఖరిని నిరసిస్తూ గొంతెత్తాలి. బీఆర్ఎస్ సర్కారు చేసిన తప్పులను ఎండగడుతూనే, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలి. ఎంతసేపూ ఫార్ములా ఈ కార్ రేస్ తదితరాల చుట్టూ కాకుండా ప్రజలందరికీ ఉపయోగపడే పనులకు శ్రీకారం చుట్టాలి. తద్వారా '2025ను ప్రజానుకూల విధానాల సంవత్సరం'గా మార్చాలి. అంతేతప్ప కొత్త సంవత్సరంలో కూడా 'కాసులు, కేసులు, కమీషన్ల' చుట్టే కథ నడుపుతామంటే అది 'ప్రజాపాలన'కు శోభనివ్వదు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com